


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar,Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 45 పేజీలు: 8+16 వెల: 6.50


# తెలంగాణ పునర్నిర్మాణం

## మహాలక్ష్మి
- మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- 26.45 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు

## ప్రజా పాలన
- ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి
- ధర్నాచౌక్ పునరుద్ధరణ
- పూలే ప్రజా భవన్ లోకి అందరికి ప్రవేశం
- గ్యారంటీల లబ్ధికి నిరంతర దరఖాస్తుల స్వీకరణ
- అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డుల జారీకి నిర్ణయం
- ఆర్థిక, విద్యుత్, సాగునీటి రంగాలపై అసెంబ్లీలో శ్వేతపత్రం

## మహిళా శక్తి
- మహిళా సంఘాలకు 5 ఏండ్లలో రూ.లక్ష కోట్లు
- ప్రతి ఏటా 5000 గ్రామసంఘాలకు రూ.5000 కోట్లు
- మహిళలకు వడ్డీ లేని రుణాలు
- మహిళా సంఘం సభ్యురాలికి రూ.10 లక్షల ప్రమాద బీమా
- మహిళా సంఘాలకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పనులు
- మహిళలకు రుణ బీమా పథకం

## శిక్షణ మరియు ఉపాధి
- నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం
- జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- 65 ఐటీఐలలో స్కిల్ సెంటర్లు
- 3 జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ ఫార్మా క్లస్టర్లు

## విద్యారంగం
- ప్రతి ఊరిలో ప్రభుత్వ బడి
- స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల కోసం ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు
- ప్రభుత్వ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు
- టీచర్ల భర్తీకి నోటిఫికేషన్లు
- వైద్య, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలల నిర్మాణం

## పట్టణాభివృద్ధి
- మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధి
- మెహదీపట్నంలో స్కై వాక్ ఏర్పాటు
- హెచ్ఎండిఏ స్థలాల పరిరక్షణ
- లేఔట్ల క్రమబద్ధీకరణ

## మైనారిటీ సంక్షేమం
- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు.
- ఉర్దూ అకాడమీ ఏర్పాటు

## చేయూత
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం

## ఉద్యోగ నియామకాలు
- టీఎస్పీఎస్సీకి నూతన కమీషన్ ఏర్పాటు
- 28 వేలకు పైగా నియామకాల భర్తీ
- 563 పోస్టులతో గ్రూప్-1
- 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు
- మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు

## పరిశ్రమలు - పెట్టుబడులు
- సీఎం దావోస్ పర్యటనతో రూ.40,232 కోట్ల పెట్టుబడులు
- 300 ఎకరాల్లో జీనోమ్ వ్యాలీ ఫేజ్-2
- ప్రభుత్వ బంజరు భూముల్లో పరిశ్రమల ఏర్పాటు
- టాటా టెక్నాలజీస్ రూ.2000 కోట్లు

## మౌలిక రంగం
- నూతన పారిశ్రామిక వాడలు
- మెగా మాస్టర్ ప్లాన్ 2050
- ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు
- ఎన్టీపీసీ రామగుండం రెండో యూనిట్ ప్రారంభం
- రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్
- బోయిన్ పల్లి డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్
- పాతబస్తీ పైనుండి మెట్రో విస్తరణ
- NH-44పై కారిడార్ నిర్మాణం
- కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ

## ఆరోగ్య తెలంగాణ
- రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం
- అందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు
- బీబీనగర్ ఎయిమ్స్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు
- డ్రగ్స్ పై ఉక్కుపాదం

## సాంస్కృతిక రంగం
- అధికారికంగా గద్దర్ జయంతి
- పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు, రూ.25 వేల పెన్షన్
- గద్దర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు
- కవులు, కళాకారులకు గద్దర్ అవార్డులు



## గృహజ్యోతి
- 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- 41.78 లక్షల మందికి పైగా లబ్ధి

## ఉద్యోగులకు అండగా ప్రభుత్వం
- ఉద్యోగులకు మొదటి తారీఖు జీతాలు
- ఆర్టీసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్ మెంట్
- జీ.ఓ. 317, 46లపై కేబినెట్ సబ్ కమిటీలు
- సింగరేణి కార్మికులకు రూ.కోటి ప్రమాద బీమా

## వ్యవసాయ రంగం
- రైతుకు పెట్టుబడి సాయం
- రాష్ట్ర రైతు కమిషన్ ఏర్పాటు
- నారాయణ పేట్ కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్
- పంటల బీమా పథకం ప్రారంభం
- ధరణి పోర్టల్ ప్రక్షాళనకు చర్యలు
- లక్షకు పైగా ధరణి సమస్యల పరిష్కారం
- కౌలు రైతుల రక్షణకు చట్టం తేవడానికి చర్యలు
- రూ.97 కోట్లతో రైతు నేస్తం


## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికై
- కులాల వారిగా 17 కార్పొరేషన్ల ఏర్పాటు
- కులగణనకు ఆమోదం
- గిరిజన కార్పొరేషన్ల ఏర్పాటు

## గ్రామీణాభివృద్ధి
- తాగునీటికి నియోజకవర్గానికో రూ.కోటి ప్రత్యేక నిధులు
- రోడ్లు లేని 422 గ్రామాలు, 3177 ఆవాసాలకు తారు రోడ్డు

## మహాలక్ష్మి
- రూ.500కే గ్యాస్ సిలిండర్
- 40 లక్షల మందికి పైగా లబ్ధి


## ఇందిరమ్మ ఇండ్లు
- రూ.22,500 కోట్లతో 4.5 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు

## తెలంగాణ చిహ్నాలు
- టీఎస్ నుంచి టీజీగా వాహనాల రిజిస్ట్రేషన్ మార్పు
- రాష్ట్రగీతంగా జయ జయహే తెలంగాణ
- ప్రభుత్వ అధికారిక చిహ్నంలో మార్పులు
- తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు



## ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం.

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



కవితను ఇడి అధికారులు అరెస్టుచేసిన అనంతరం వారితో వాగ్వాదానికి దిగిన మాజీ మంత్రి కెటిఆర్

# కవిత అరెస్టు

>> ఇడి అధికారులు అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీల మెమో ఇచ్చారు. కవితతో పాటు ఆమె భర్త అనిల్‌కు కూడా సమాచారం ఇచ్చామని, మనీలాండరింగ్ చట్టం సెక్షన్ 3 కింద కవిత నేరానికి పాల్పడ్డారని ఈడీ వెల్లడించింది.

**కవిత పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ 19వ తేదీకి వాయిదా**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అరెస్టుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) శుక్రవారం రాత్రి అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవితను మనీలాండరింగ్ చట్టం 19 కింద అరెస్టు చేసినట్లు ఇడి అధికారులు వెల్లడించారు. అంతకు ముందు మధ్యాహ్నం 1.45 గంటల నుంచి సాయంత్రం 6.45 గంటల వరకు జూబ్లీహిల్స్‌లోని ఆమె ఇంట్లో సోదాలు చేసి ఫోన్‌లతో పాటు పలు డాక్యుమెంట్లను జప్తు చేశామని ఇడి అధికారులు తెలిపారు. ఓవైపు తాము సోదాలు చేస్తున్న వేళ సాయంత్రం ఆరు గంటల సమయంలో 20 మంది వ్యక్తులు అనధికారికంగా ఇంట్లోకి ప్రవేశించి రభస చేశారని, అరెస్టుకు సంబంధించి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన వారెంట్‌ను, సెర్చ్ వారెంట్‌ను చూపినా వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని ఇడి అధికారులు వివరించారు. దీని తరువాత కవితను అరెస్టు చేసి, విమానాశ్రయానికి తరలిస్తుండగా ఆమె ఇంటివద్ద బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగగా పోలీసులు లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టి తమకు మార్గం సుగమమం చేశారని ఈడీ అధికారులు తెలిపారు. దీనిపై స్థానిక పోలీసులకు ఈడీ అధికారులు ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ కొందరితో కలిసి తమ విధులను అడ్డుకున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. కవితను సాయంత్రం 5.20 గంటల సమయంలో అరెస్టు చేశామని, దీ నిపై ఆమె భర్త అనిల్ కుమార్‌కు సమాచారం ఇచ్చామని ఈడీ అధికారులు వివరించారు. మరోవైపు కవితను శంషాబాద్ విమానాశ్రయం నుంచి శుక్రవారం రాత్రి ఢిల్లీకి తరలించిన ఈడీ అధికారులు ఈ రాత్రి ఈడీ కార్యాలయంలోనే నిర్బంధంలో వుంచనున్నారు. కవితను నిర్బంధించేందుకు ఈడీ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. కాగా శనివారం ఉదయం కవితకు ఢిల్లీలోనే వైద్య పరీక్షలు నిర్వహించి మధ్యాహ్నం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అనంతరం లిక్కర్ స్కాం కేసులో కవితను మరింతగా విచారించేందుకు ఈడీ అధికారులు కస్టడీ పిటిషన్ వేయనున్నారు. కవితను పది రోజుల పాటు కస్టడీకి కోరాలని ఈడీ అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. ఇదే కేసులో అరెస్టయి తిహార్ జైల్లో వున్న అమిత్ అరోరా లిక్కర్ స్కాంకు సంబంధించి సౌత్ గ్రూప్‌కు సంబంధించి ఇచ్చిన సమాచారం ఆధారంగానే కవిత ను ఈడీ అ ధికారులు అరెస్టు చేసినట్లు తెలిసింది. ఈడీ కార్యాలయంలో శనివారం ఉదయం అమిత్ అరోరా సమక్షంలో కవితను విచారించనున్నట్లు తెలిసింది. ఈ విచారణ తరువా తే కవితను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచే వీలుందని తెలిసింది.

**అక్రమంగా అరెస్ట్ చేశారంటూ సుప్రీం కోర్టులో కవిత ఛాలెంజ్ పిటిషన్**

కాగా, తనను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్టు చేశారని కవిత తరఫున శనివారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని తెలిసింది. ఇందుకు స ంబంధించి ఆమె తరపు న్యాయవాదులు ఢిల్లీలో న్యాయపరమైన అంశాలను పరిశీలించినట్లు సమాచారం. తన పిటిషన్ ఓవైపు సుప్రీం కోర్టులో విచారణలో వుండగానే ఈడీ అధికారులు అరెస్టు చేయడం అన్యాయమని ఆమె తన చాలెంజ్ పిటిషన్‌లో కోరనున్నారు.

**ఇంటి వద్ద ఉద్రిక్తత పరిస్థితి**

అరెస్టుకు ముందు జరిగిన పలు పరిణామాలు కవిత ఇంటి వద్ద ఉద్రిక్తతలకు దారితీశాయి. కొంతకాలంగా ఈడీ విచారణకు గైర్హాజర్ అవడంతో పాటు త నను విచారణకు పిలవకుండా చూడాలని కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన తరుణంలో ఈడీ అధికారులు శుక్రవారం నాడు ఆమెకు అనూహ్యంగా షాక్ ఇచ్చారు. కవిత వేసిన పిటిషన్‌పై శుక్రవారం నాడు ఓవైపు సుప్రీం కోర్టులో విచారణ జరుగుతుండగానే మరోవైపు ఈడీ, ఐటి అధికారులతో కలిసి ఏడు బృందాలుగా ఏర్పడి జూబ్లీహిల్స్‌లోని కవిత ఇంటికి చేరుకుని ఉన్నపళంగా తనిఖీలు చేబట్టారు. ఆ సమయంలో కవిత సహా ఆమె కుటుంబ సభ్యులు ఇంట్లోనే వుండగా రెండు విభాగాల అధికారులు తాము ఎందుకు వచ్చిందనే విషయాన్ని చెబుతూ ఇంట్లో సోదాలు చేబట్టారు. ఈ బృందంలో మహిళా అధికారులు కూడా వున్నారు. ఈ సందర్భంగా కవితకు చెందిన మూడు సెల్‌ఫోన్లతో పాటు ఆమె భర్త ఇతర కుటుంబ సభ్యులకు చెందిన మొత్తం 16 ఫోన్లను ఈడీ, ఐటి అధికారులు జప్తు చేశారు. కవిత ఇంట్లో ఈడీ, ఐటి అధికారులు సోదాలు చేస్తున్నారనే విషయం తెలుసు కుని బిఆర్ఎస్ శ్రేణులు అక్కడికి చేరుకోగా అంతకు ముందే అక్కడ బందోబస్తు చేబట్టిన పోలీసులు వారిని చెదర గొట్టారు. తనిఖీల సందర్భంగా ఈడీ, ఐటి అధికారులు లిక్కర్ స్కాంలో కవిత పాత్రను నిరూపించేందుకు సంబంధించిన పత్రాల కోసం నాలుగు గంటలకు పైగా అన్వేషించారు. లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్ తరఫున కవిత ముఖ్య భూమిక వహించినట్లు సిబిఐ ఆరోపించడం తెలిసిందే. సౌత్ గ్రూప్ తరపున రెండు వందల కోట్ల రూపా యలను కవిత ఢిల్లీలో అధికారంలో వున్న ఆప్ నేతలకు ముడుపులుగా ఇచ్చినట్లు సిబిఐ పేర్కొనడం విదితమే.

**ఇడి అధికారులతో కెటిఆర్ వాగ్వివాదం**

ఈ క్రమంలోనే కవితను విచారించేందుకు ఈడీ అధికారులు కవితకు రెండు నెలలుగా పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఆమె విచారణకు హాజరు కాకుండా విచారణ పేరిట ఈడీ తనను వేధిస్తోందని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఇప్పటికి పలుమార్లు వాయిదాపడి శుక్రవారం మరోసారి విచారణకు వచ్చింది. శుక్రవారం నాటి విచారణ కూడా వాయిదా పడగా ఇదే సమయంలో ఈడీ, ఐటి అధికారు లు హైదరాబాద్‌లోని కవిత ఇంట్లో ఉన్నట్లుంది సోదాలు చేబట్టారు. సోదాల సందర్భంగా ఈడీ, ఐటి అధికారులు కవిత ఇంట్లో సెల్‌ఫోన్లతో పాటు కంప్యూటర్లు, లాప్ టాప్‌లను పరిశీలించి అందులో కొన్నింటిని జప్తు చేశారు. ఈ సందర్భంగా కవిత సోదరుడు మాజీ మంత్రి కెటిఆర్‌తో పాటు హరీష్ రావు ఇతర బిఆర్ఎస్ నాయకులు హుటాహుటిన కవిత ఇంటికి చేరుకుని కవితను ఎలా అరెస్టు చేస్తారని ఈడీ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ సాగుతుండగానే ఎలా అరెస్టు చేస్తారని వారు ఈడీ అధికారులను ప్రశ్నించారు. ఒక దశలో కెటిఆర్ ఈడీ అధికారులతో పదే పదే వాగ్వివాదానికి దిగడంతో వారు దీనిపై మాతో గొడవలు వద్దు...అరెస్టు వారంటుతో వచ్చాం...అరెస్టు చేస్తున్నాం...మీకు ఏమైనా అభ్యంతరాలు వుంటే కోర్టులో తేల్చుకోండి...అంటూ సమాధానం ఇచ్చా రు.

## నేడే విడుదల

>> గడువు ముగియనున్నది. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఎన్నికల సంఘం అధికారుల బృందాలు స్థానిక రాజకీయ పార్టీలు క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూలును సిద్ధంచేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూలుప్రకటించారు. ఏప్రిల్ 11నుంచి మే 19వ తేదీవరకూ ఏడుదశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్లలెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారికూడా ఏప్రిల్ మేనెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేస్తోంది. షెడ్యూలుప్రకటించగానే ఎన్నికలకోడ్ అమలులోకి వస్తుంది. ఎన్నికల సంఘం గణాంకాలప్రకారం అరుణాచల్‌ప్రదేశ్; సిక్కిం, అసెంబ్లీల గడువు జూన్ రెండవ తేదీతోను, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గడువు జూన్ 16తోను, ఒడిశా అసెంబ్లీ గడువు జూన్ 24వ తేదీతో ముగుస్తున్నాయి. ఎన్నికలసంఘంలో ఇద్దరు కమిషనర్లు లేకపోవడంవల్ల కొంతమేర ప్రకటన జాప్యం జరుగుతుందేమోనని అందరూ భావించారు. అయితే ప్రధాని నేతృత్వంలోని హైపవర్‌కమిటీ ఈసీ సభ్యుల ఎంపికకోసం భేటీ అయింది. తదనంతరం రెండుపేర్లను రాష్ట్రపతికి పంపగా వెంటనే ఆమోద ముద్ర లభించింది. అలా ఎన్నికల సంఘానికి కొత్త ఎన్నికల కమిషనర్లు కూడా రావడంతో ఇపుడు ఎన్నికల ప్రక్రియ నిరాఘాటంగా కొనసాగేందుకు వీలుకలిగింది. కాగా శుక్రవారమే ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సమక్షంలో జ్ఞానేష్‌కుమార్, డాక్టర్ సుఖ్‌బీర్‌సింగ్ సంధు ఎన్నికల కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టారు.

## ‘సాగర్’ను కాపాడండి

>> కట్టపై పెరిగిన చెట్లపొదలు వెంటనే తొలగించాలని ఎన్‌డిఎస్‌ఎ అధికారులు తెలిపారు. తెలంగాణ అధికారులు ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ విషయంలో అనేక ఆటంకాలు ఎదుర్కొంటున్నామని ఎన్‌డిఎస్‌ఏ అధికారులకు ఫిర్యాదు చేయగా కెఆర్‌ఎంబి అధికారులు మాత్రం అలాంటి అడ్డంకి ఏపీ మా నుంచి ఎదురవడం లేదని వివరించారు. ఫిబ్రవరి 2న తెలంగాణ ఇఎన్‌సి లేఖ రాయగా ఫిబ్రవరి7,8 తేదిలలో ఎన్‌ఎస్‌పి డ్యామ్ పరిధిలో రిపేర్లకోసం తెలంగాణ అధికారులను అనుమతించాలని సిఆర్‌పిఎఫ్ కమాండెంట్‌కు లేఖలో తెలిపామని కెఆర్‌ఎంబి అధికారులుతెలిపారు. అధికారులు 12 అంశాలపై చర్యలుతీసుకోవాలని కెఆర్‌ఎంబికి తెలిపారు.



శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన జితేందర్ రెడ్డి

## కాంగ్రెస్‌లో చేరిన జితేందర్ రెడ్డి

### కొద్దిసేపటిలోనే రెండు కీలకపదవులు ఇచ్చిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్ / మహబూబ్‌నగర్, మార్చి15:** జాతీయ భారతీయ జనతా పార్టీకి షాక్ తగిలింది. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి ఎ.పి. జితేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో జితేందర్‌రెడ్డి, ఆయన కుమారుడు కాంగ్రెస్‌లో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి బిజెపి మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి టికెట్ ఆశించగా, బిజెపి నుంచి ఆయనకు నిరాశే ఎదురైంది. దీంతో అసంతృప్తికి లోనైన జితేందర్ నివాసానికి గురువారంనాడు సిఎం రేవంత్‌రెడ్డి వెళ్లిన విషయం తెలిసిందే, ఆయన్ను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్‌లో చేరారు. అలా చేరిన కొద్దిసేపటికే జితేందర్‌రెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి రెండుపోస్టులు ఇచ్చారు. సిఎం ఆదేశాల మేరకు న్యూఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా (క్రీడా వ్యవహారాలు) నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## కవిత అరెస్టుకు రౌస్ అవెన్యూ కోర్టు వారెంట్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత అరెస్టుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు వారంట్ ఇచ్చింది. లిక్క ర్ స్కాం కేసును సిబిఐతో పాటు ఈడీ వేరు వేరుగా విచారిస్తుండడం తెలిసిందే. ఈ రెండు విభాగాలకు సంబంధించిన కేసుల్లో ఎక్కువగా రౌస్ అవెన్యూ కోర్టు పరిధిలోనే వుండడం గమనార్హం. కవిత అరెస్టు కోసం రౌస్ అవెన్యూ కోర్టు మనీలాండరింగ్ చట్టం 2022 (15 ఆఫ్ 2023) కింద అరెస్టు వారెంట్ జారీ చేసింది. లిక్కర్ స్కాంలో కవిత మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీతో పాటు సిబిఐ అధికారులు ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు నుంచి ఈడీ అధికారులు అరెస్టు వారెంట్ జారీ చేయించి దీనిని తమ వెంట తీసుకుని మధ్యాహ్నం హైదరాబాద్‌కు వచ్చారు. అనంతరం హైదరాబాద్‌లోని ఐటి అధికారులతో కలిసి ఈడీ అధికారులు జూబ్లీహిల్స్‌లోని ఆమె ఇంటికి చేరుకుని నాలుగు గంటల పాటు సోదాలు చేసి అనంతరం సాయంత్రం ఆరు గంటల సమయంలో అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు.

## కవిత అరెస్టుతో ఇడి ముందుకు నేడు కేజ్రీవాల్?

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఈడీ అధికారులు శుక్రవారం అరెస్టు చేయడంతో శనివారం నాడు ఇడి విచారణకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ హాజరు కానున్నారని తెలిసింది. తనను ఇడి విచారణ నుంచి మినహాయించాలని కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అ వెన్యూ కోర్టు శుక్రవారం డిస్మిస్ చేసింది. దీంతో శనివారంనాటి విచారణకు కేజ్రీవాల్ తప్పని సరిగా హాజరు కావాల్సిన పరిస్థితులు తలెత్తాయి.

## పిఆర్సీలో ఫిట్మెంట్ ఎంత?

### ఇప్పటికే పెండింగ్‌లో మూడు డిఎలు

### అడ్వాన్స్‌మెంట్ శ్లాబ్ మారే అవకాశం

### వేతన సవరణపై ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆశలు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త** :వేతన సవరణ (పిఆర్సీ) తమకు అనుకూలంగా ఉంటుందని ప్రభుత్వ ఉద్యోగులు ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పెండింగ్‌లో నాలుగు డిఎలు (డియర్‌నెస్ అలవెన్స్) ఉండగా, వేతన సవరణ అమలులో కూడా తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో వేతన సవరణ అమలు చేస్తుందనే దిశగా ఉద్యోగులు భావిస్తున్నారు. పిఆర్సీలో ఫిట్మెంట్ ఎంత ఉంటుంది, అడ్వాన్స్‌మెంట్ స్లాబులు మార్చుతుందా, పెండింగ్‌లోని డిఎలు ఎప్పుడు అమలు చేస్తుందనేదానేది తాజాగా ఉద్యోగుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రిటైర్డ్ ఐఏఎస్ శివశంకర్ చైర్మన్‌గా రెండో పిఆర్సీ కమిషన్‌ను అక్టోబరు 2న బిఆర్ఎస్ ప్రభుత్వం నియమించింది. ఆరు మాసాలాల్లో నివేదిక ఇవ్వాలని సూచించింది. ఈ కమిటీ కడువు ఏప్రియ్ 2తో ముగియనుంది. పిఆర్సీపై కమిటీని నియమించిన వెంటనే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగ లేదు. కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఈ నెల 11 వరకూ పిఆర్సీ కమిటీ ఉద్యోగ సంఘాల నుండి ప్రతిపాదనలు, సిఫార్సులు, సలహాలను స్వీకరించింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలన్నీ తమ ప్రతిపాదనలను కమిటీ ముందుంచాయి. ఫిట్‌మెంట్ విషయమై వివిధ సంఘాలు రకరకాల ప్రతిపాదనలు చేశాయి. రెండవ పీఆర్సీకి సంబంధించి 51 శాతం ఫిట్మెంట్‌తో గత జూలై నెల నాటికి ఉన్న 33.67 శాతం మొత్తం కలిపి అమలు, కనిష్ట వేతనం రూ.35 వేల నుండి గరిష్టంగా రూ.2,99,100 ఇవ్వాలని, ఓపీఎస్ పద్ధతిని కొనసాగింపు, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీన్‌ను ఇప్పుడున్న 6/12/18/24 స్థానాలలో 5/10/15/20-25లుగా ఇవ్వడం, ఇంటి అద్దె బత్యం పెంపు, కనీస పెన్షన్ మొత్తాన్ని రూ.17,500లకు పెంపు, రిటైర్మెంట్ గ్రాట్యుటీ రూ.24 లక్షలకు పెంపు, దహన ఖర్చులు రూ.75 వేలు చేయడం, హౌస్ బిల్డింగ్ అడ్వాన్సులను రూ.30, 40, 50 లక్షలకు పెంపు, చైల్డ్ కేర్ లీవ్ 180 రోజులకు పెంపు వంటి పలు ప్రతిపాదనలు చేశాయి. కాగా గత ప్రభుత్వాలు 1998లో 11 శాతం, 2005లో 8.5 శాతం, 2010ల 22 శాతం, 2013లో 27 శాతం మధ్యంతర భృతి ప్రకటించాయి. తెలంగాణ తొలి వేతన సవరణ 2018 నుండి అమలు చేయాల్సి ఉండగా, దాదాపు రెండు ఏళ్లు (21 నెలలు) ఆలస్యంగా 2020లో ప్రకటించి బకాయిలను నోషనల్‌గా ప్రకటించడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. మూడు నెలల్లో ఇవ్వాల్సిన నివేదికను 30 నెలలు అలస్యంగా సమర్పించింది. ఈ నేపథ్యంలో తొలి పిఆర్సీ గడువు 2023 జూన్ 30తో ముగిసింది. జూలై నుండి రెండవ పిఆర్సీ అమల్లోకి రావాల్సి ఉంది. ఇక ఇప్పటికే ప్రభుత్వం మూడు డిఎలు చెల్లించాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం తొందర్లోనే మరో డిఎను కూడా మంజూరు చేయబోతున్న నేపథ్యంలో దీంతో కలుపుకొని తెలంగాణలో నాలుగు డిఎలు రావాల్సి ఉంటుంది. ఇవి మంజూరు చేయకుండా పిఆర్సీని ప్రకటిస్తే మరోసారి తీవ్రంగా నష్టపోతామని ఉద్యోగ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈసారి కూడా మళ్లీ పిఆర్సీ నివేదిక మరికొద్ది రోజుల సమయం జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి. కొద్ది రోజుల్లోనే సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో గడువు ముగిసే ఏప్రిల్ 30లోగా సిఫార్సుల నివేదికను ఇస్తుందా అనేది సందేహాస్పదమే అవుతోంది.

## రాజ్‌భవన్‌లో ప్రధాని మోడీ బస

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి15:** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పక్కా వ్యూహంతో ప్రణాళికలు రచిస్తోంది. తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా పావులు కదుపుతుంది. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ మల్కాజ్‌గిరి రోడ్ షో నిర్వహించారు. రోడ్ షో ముగించుకుని రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. రాత్రి రాజ్‌భవన్‌లోనే ప్రధానమంత్రి బస చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనస్వాగతం పలికారు. శనివారం ఉదయం 11 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు ప్రధాని మోదీ వెళ్తారు. అక్కడి నుంచి నాగర్‌కర్నూల్‌కు వెడతారు. మధ్యాహ్నం12 గంటలకు నాగర్‌కర్నూల్‌లో బిజెపి భారీ బహిరంగ సభలో మోడీ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1 గంటకు నాగర్‌కర్నూల్ నుంచి కర్ణాటకలోని గుల్బర్గాకు మోదీ వెళ్తారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:15/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 269371
2nd Prize Rs.7000/- 33054
3rd Prize Rs.3500/-
03971 06481 07949 10983 29268
30741 30947 40349 49572 89853
4th Prize Rs.200/-
2661 3321 4220 4245 4890 5356 6823
8342 8894 9099
5th Prize Rs.100/-
0634 0663 0750 0934 2379 4066 5352
8619 8962 9110
6th Prize Rs.50/-
0071 1372 2372 4169 5381 7203 8474
0205 1429 2500 4221 5854 7288 8537
0232 1435 2514 4307 5934 7464 8688
0297 1484 2538 4319 6015 7468 9112
0619 1514 3418 4357 6196 7492 9161
0633 1541 3478 4367 6414 7616 9327
0650 1660 3488 4501 6473 7645 9500
0667 1663 3563 4735 6510 7674 9654
0672 1688 3565 4810 6656 7822 9872
0728 1698 3572 4818 6777 7829 9996
0781 1719 3711 4850 6956 7918
0782 1793 3842 4868 6971 8166
0888 1910 4042 4893 7092 8359
0943 2082 4050 5171 7126 8399
1063 2114 4127 5269 7194 8409

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 664712
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07848 21232 34227 36122 38711
48045 71573 81441 87494 88916
4th Prize Rs.200/-
0686 1148 1486 2918 3306 3906 5773
8975 9147 9303
5th Prize Rs.100/-
0484 1056 1473 2226 3640 3844 6564
6596 7050 7425
6th Prize Rs.50/-
0297 1436 4136 5478 6908 7790 9502
0335 1562 4223 5688 6941 7904 9515
0423 1710 4287 5910 6949 8474 9534
0535 1965 4355 6302 7071 8591 9538
0674 2320 4467 6326 7077 8593 9595
0804 2532 4473 6364 7094 8608 9682
0891 2549 4521 6402 7182 8738 9704
0952 2969 4581 6520 7344 8772 9887
1034 3045 4585 6658 7395 8831 9920
1111 3087 4669 6664 7514 8833 9955
1119 3113 4741 6745 7545 8849
1171 3780 4823 6756 7605 9162
1229 3897 4904 6826 7608 9227
1310 4028 4906 6837 7714 9294
1333 4067 5154 6888 7772 9327

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:15/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 728647
2nd Prize Rs.7000/- 50560
3rd Prize Rs.3500/-
35647 36884 42628 46274 47731
68351 71820 80938 92827 96058
4th Prize Rs.200/-
1673 3231 3681 4769 6236 7159 7758
8289 9563 9787
5th Prize Rs.100/-
0048 2108 2709 3953 4426 5832 5873
6407 8342 8744
6th Prize Rs.50/-
0083 1914 3926 5215 6326 7599 8719
0113 2121 3968 5219 6357 7671 8833
0143 2207 4006 5422 6390 7704 8880
0288 2352 4040 5481 6772 7723 9218
0346 2354 4047 5597 6802 7779 9270
0424 2358 4059 5598 6860 7782 9294
0630 2673 4289 5651 6913 7851 9548
0659 2898 4324 5736 6958 7934 9561
0709 3484 4329 5942 6974 7952 9953
0845 3486 4450 5956 7085 8179 9959
0977 3602 4857 5957 7089 8250
1210 3694 4946 5985 7388 8354
1244 3762 5074 6015 7515 8412
1269 3901 5092 6244 7556 8575
1894 3917 5158 6270 7582 8598

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 485469
2nd Prize Rs.7000/- 23683
3rd Prize Rs.3500/-
08796 24170 27437 29706 62013
64067 66235 79172 87898 89852
4th Prize Rs.200/-
0318 1112 3234 3380 3581 3839 4638
6701 7864 8219
5th Prize Rs.100/-
0597 0674 3052 3377 5686 6332 8306
8316 9320 9539
6th Prize Rs.50/-
0081 0979 2406 4364 6571 8149 9474
0111 1108 2571 4781 6589 8157 9552
0163 1154 2590 4824 6604 8192 9592
0224 1317 2769 5033 6650 8199 9650
0265 1332 2836 5065 6695 8231 9742
0313 1407 2856 5324 6977 8336 9818
0379 1436 2922 5421 7406 8447 9834
0407 1447 3039 5601 7477 8458 9850
0410 1504 3112 5653 7592 8893 9945
0492 1839 3197 5682 7621 8911 9949
0740 2077 3304 5709 7743 9129
0780 2086 3378 5777 7854 9180
0842 2249 3474 5807 7969 9249
0845 2294 3714 6403 7992 9376
0885 2378 3840 6561 8134 9440

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:15/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 138318
2nd Prize Rs.7000/- 63951
3rd Prize Rs.3500/-
10672 11755 32483 37303 54297
54629 65341 71113 81179 98838
4th Prize Rs.200/-
1436 2467 3453 3976 4039 5298 5625
7122 7280 8974
5th Prize Rs.100/-
0225 0602 0804 2615 3058 3821 4179
5176 5204 6253
6th Prize Rs.50/-
0148 1150 2391 4502 6061 7794 9187
0168 1280 2696 4537 6164 7982 9203
0280 1539 2989 4604 6223 8124 9315
0415 1592 3106 4628 6515 8319 9326
0481 1638 3193 4809 6772 8373 9520
0487 1687 3367 4835 6784 8459 9721
0496 1706 3401 4861 6791 8639 9757
0661 1793 3568 4914 6832 8790 9858
0670 2018 3571 5071 7039 8836 9864
0818 2081 3583 5101 7075 8911 9943
0866 2119 3738 5394 7235 8913
0962 2172 4028 5446 7321 8921
0997 2259 4080 5611 7358 8988
1049 2364 4305 5795 7517 9069
1086 2375 4479 5892 7553 9078

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 396566
2nd Prize Rs.7000/- 63411
3rd Prize Rs.3500/-
04259 26199 33607 36725 44914
51425 55210 68928 91325 95816
4th Prize Rs.200/-
0753 3068 3506 3773 4740 7228 7470
7739 8325 9965
5th Prize Rs.100/-
0435 2134 2321 4554 4637 5078 5324
8198 8890 9397
6th Prize Rs.50/-
0043 1969 3586 5019 7107 8285 9612
0264 2168 3760 5156 7236 8588 9622
0690 2205 3761 5256 7285 8673 9628
0735 2495 3832 5362 7308 8826 9665
0743 2636 3897 5446 7523 8834 9751
0886 2837 3923 5904 7531 8839 9791
1020 2880 4078 6012 7555 9013 9799
1060 2883 4194 6104 7610 9187 9840
1207 3101 4256 6244 7733 9271 9910
1298 3122 4261 6329 7746 9366 9972
1449 3154 4438 6377 7778 9396
1640 3242 4683 6567 7933 9487
1670 3267 4782 6933 8046 9488
1743 3459 4933 6987 8248 9497
1942 3562 4975 7059 8278 9547

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:15/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 514263
2nd Prize Rs.7000/- 00281
3rd Prize Rs.3500/-
14193 14375 39767 43777 55939
63956 69201 77739 81341 84673
4th Prize Rs.200/-
0150 0594 1563 1659 2859 3197 3955
5240 8533 8996
5th Prize Rs.100/-
0072 3593 3642 4146 4675 4751 5823
7110 7278 9271
6th Prize Rs.50/-
0116 2199 3687 5060 6108 7454 8668
0132 2366 3695 5199 6240 7456 8801
0362 2474 3726 5212 6310 7494 8851
0468 2545 3793 5234 6520 7508 8916
0474 2557 3825 5261 6547 7614 9063
0501 2649 3833 5342 6746 7793 9103
0675 2863 3928 5441 6754 7879 9260
1045 2936 3945 5476 6882 7926 9269
1093 3019 3999 5692 7030 8060 9592
1368 3023 4093 5818 7099 8160 9922
1611 3062 4160 5943 7331 8337
1739 3310 4190 5994 7340 8473
1840 3332 4194 6049 7359 8537
1842 3337 4509 6069 7361 8540
1843 3555 4868 6078 7383 8559

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 952785
2nd Prize Rs.7000/- 50668
3rd Prize Rs.3500/-
10125 10723 30136 34054 39028
45561 51291 58470 74445 90548
4th Prize Rs.200/-
1194 2381 3988 7196 7546 7637 7997
8246 8391 9157
5th Prize Rs.100/-
1673 3303 5888 5906 6479 6715 7506
8929 9762 9907
6th Prize Rs.50/-
0088 0983 2122 3672 5910 7430 8722
0110 1015 2194 3799 6009 7452 8801
0193 1058 2350 4021 6541 7490 8811
0234 1238 2602 4080 6583 7508 8846
0291 1311 2775 4250 6596 7531 8856
0326 1366 2782 4345 6726 7700 8895
0460 1402 3047 4384 6924 7925 8991
0603 1429 3087 4407 6961 7926 9235
0666 1469 3142 4877 7046 7932 9310
0704 1630 3182 5305 7190 7936 9824
0735 1828 3348 5308 7222 8227
0736 1852 3392 5544 7234 8288
0789 1885 3411 5591 7266 8372
0850 2114 3555 5679 7275 8409
0862 2117 3624 5899 7323 8712

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:15/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 823864
2nd Prize Rs.7000/- 47318
3rd Prize Rs.3500/-
00000 06678 14648 23551 24343
55645 63034 74332 83073 88796
4th Prize Rs.200/-
0844 1011 1533 3174 5931 6286 7113
7301 7442 9622
5th Prize Rs.100/-
1227 2341 2914 4632 4860 5997 6510
8253 9103 9751
6th Prize Rs.50/-
0163 1588 3355 5060 6649 7855 9122
0527 1736 3531 5090 6662 7870 9290
0606 2017 3583 5190 6727 7928 9318
0737 2039 3663 5252 6799 8079 9377
0781 2047 3820 5269 7175 8255 9393
0782 2154 3831 5288 7230 8273 9605
0800 2591 3914 5376 7350 8416 9667
0814 2606 4207 5387 7385 8468 9673
0950 2612 4245 5426 7421 8507 9708
1010 2748 4661 5701 7433 8651 9982
1112 2765 4796 5705 7448 8672
1126 2770 4855 5793 7580 8813
1295 2806 4942 6082 7612 8913
1359 2929 4996 6097 7630 8921
1566 3349 5034 6302 7854 9085

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 738748
2nd Prize Rs.7000/- 62903
3rd Prize Rs.3500/-
02378 02931 04116 07246 12294
22896 42224 55931 58728 93606
4th Prize Rs.200/-
1381 1510 1653 3160 3974 4463 4529
5569 7337 7459
5th Prize Rs.100/-
2555 4896 4897 4954 5633 7285 8130
8267 9058 9659
6th Prize Rs.50/-
0077 1243 2603 3527 5269 7309 8820
0192 1506 2634 3578 5380 7416 8822
0286 1525 2648 3593 5424 7443 8960
0677 1650 2668 3765 6207 7475 9066
0699 1897 2699 3894 6338 7555 9118
0715 1995 3007 4111 6363 7684 9194
0727 2059 3072 4173 6372 7746 9197
0775 2231 3089 4237 6483 7911 9232
0792 2247 3108 4391 6584 8057 9507
0837 2263 3129 4470 6787 8159 9668
0961 2304 3165 4875 7091 8315
1025 2369 3277 5067 7151 8388
1041 2373 3333 5127 7162 8396
1092 2416 3341 5133 7222 8399
1123 2581 3502 5196 7296 8412

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:15/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 929509
2nd Prize Rs.7000/- 53802
3rd Prize Rs.3500/-
18842 29765 31359 42683 53271
64399 75973 86470 97264 97507
4th Prize Rs.200/-
0367 1601 2807 3070 4917 6603 7214
7603 8185 8486
5th Prize Rs.100/-
1253 1589 2476 2584 2896 4134 5208
6124 8743 9626
6th Prize Rs.50/-
0386 1780 3118 4494 5831 7082 8560
0417 1862 3205 4562 5840 7142 9184
0432 1967 3314 4767 5860 7166 9264
0467 1993 3381 4847 5887 7316 9320
0822 2077 3393 5028 6176 7429 9453
0836 2233 3764 5185 6326 7482 9454
0873 2294 3781 5225 6521 7640 9528
0903 2387 3849 5271 6575 7885 9588
0935 2512 3860 5303 6727 7891 9836
1030 2540 3909 5333 6749 7897 9933
1255 2687 3921 5533 6814 8095
1441 2859 3973 5561 6820 8175
1563 2881 4302 5625 6873 8200
1703 2916 4421 5699 6962 8339
1740 3044 4472 5734 7077 8505

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 728950
2nd Prize Rs.7000/- 96231
3rd Prize Rs.3500/-
17190 17810 28260 39520 41500
52758 63214 74171 85489 96793
4th Prize Rs.200/-
1705 1847 2523 2549 3397 5389 5509
6622 8791 9041
5th Prize Rs.100/-
1489 1929 3468 3603 3605 3913 4415
4453 4582 9898
6th Prize Rs.50/-
0042 1471 2450 3170 4490 6280 8406
0120 1661 2497 3279 4561 6475 8450
0132 1683 2563 3284 4571 6524 8589
0282 1689 2683 3300 4724 6536 8974
0297 1695 2737 3363 4743 6584 9238
0309 1892 2772 3515 4776 6939 9348
0370 1984 2835 3656 4828 7073 9395
0429 2033 2843 3780 4930 7285 9454
0444 2048 2923 3873 4972 7287 9571
0472 2230 3053 3986 5068 7604 9882
0714 2313 3061 4018 5386 8039
0725 2336 3064 4151 5404 8073
0767 2345 3116 4210 6045 8168
1103 2436 3157 4321 6097 8213
1139 2444 3163 4349 6256 8334

## వారం - వర్జ్యం

తేది: 16-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా 9:39 , రోహిణి సా 4:05
వ,ఉ 08:06 -9:41, 2) రా 9:50-11:29,
దు:ఉ 06:24 - 08:00,
శుభసమయం ఉ.7:35-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:**గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.వస్త్ర వ్యాపారం బాగుంటాయి.

**వృషభ:**కోర్టు వ్యవహారాలు అనుకూలంగామారుతాయి.ప్రయోగలు విజయవంతం అవుతాయి.

**మిథునం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.వస్తు లాభం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికిఅనుకూలంగా ఉంది. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి. వస్త్ర లాభం.

**తుల :** నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**వృశ్చికం:**భూవివాదాలు పరిష్కరించుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు.కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :**.కొత్త గృహం,ఉద్యోగానికి అనుకూలమైన కాలం.ప్రయాణాలలో అసౌకర్యం.

**కుంభం:**కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**మీనం :**సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు, పరిపరిష్కారమై లబ్ధి పొందుతారు. కార్య జయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
WWW.VAARTHA.COM

కాంగ్రెస్‌లో చేరిన జితేందర్ రెడ్డి 2లో
ఎన్నికల బాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు: సుప్రీం 5లో

ఖమ్మం
fb.com/vaartha
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
16-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 45 పేజీలు: 8+16 వెల: 6.50

# ఎన్నికల బాండ్ల పథకం అతిపెద్ద కుంభకోణం: మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, మార్చి 15:** ఎన్నికల సంఘం బయటపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బిజెపి అనుసరిస్తోన్న అవినీతి వ్యూహాలను బహిర్గతం చేస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. స్వతంత్ర భారతంలో ఇది అతిపెద్ద కుంభకోణమని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేయించాలని డిమాండ్ చేసింది. అప్పటివరకు కాషాయ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను నిలిపివేయాలని పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ స్పందిస్తూ ఎన్నికల బాండ్ల ముసుగులో చోటుచేసుకున్న అవినీతి కార్యకలాపాలపై న్యాయస్థానం నియమించిన అధికారులతో విచారణ జరిపించాలన్నారు. అవినీతికి పాల్పడం, పాల్పడనివ్వం అని ప్రధాని చెబుతారు. కానీ ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి నిధులను ఎలా సేకరిస్తోందనే విషయం సుప్రీంకోర్టు బయటపెట్టింది. బిజెపి 50 శాతం విరాళాలు పొందగా, కాంగ్రెస్‌కు 11 శాతం వచ్చినట్లు ఎస్‌బిఐ ఇచ్చిన సమాచారంతో వెల్లడయింది. బడా వ్యాపారవేత్తలు అంత మొత్తంలో ఆ పార్టీకి నిధులు ఎలా సమకూర్చారు? విరాళాలు ఇచ్చిన వారిలో ఎక్కువగా ఇడి, ఐటిల దాడులను ఎదుర్కొన్నవారే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికలకు తాము ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి రూ.కోట్లు సేకరించిందని, వారికి రూ.6000కోట్లు విరాళంగా రావడం అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. వీటిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని అప్పటివరకు బిజెపి బ్యాంకు ఖాతాలను నిలిపివేయాలన్నారు. స్వతంత్ర్య భారతంలో ఇది అతిపెద్ద కుంభకోణం. సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం మాకు



ఉంది. ప్రజాకోర్టుకు వెళతాం అని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేష్ పేర్కొన్నారు. మహారాష్ట్రలోని పాల్ఘడ్ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన ఇవిఎంలకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదన్నారు. వివిప్యాట్‌ల స్లిప్పుల అంశంపై తమ విజప్తిని తెలియచేసేందుకు ఏడాదిగా ప్రధాని ఎన్నికల కమిషనర్ అపాయింట్‌మెంట్ కోరుతున్నా అటునుంచి స్పందన లేదన్నారు.



# ఢిల్లీ లిక్కర్ స్కాం
# ఎమ్మెల్సీ కవిత అరెస్టు

## ఆమె నివాసంలో నాలుగున్నర గంటలపాటు సోదాలు జరిపిన ఇడి, ఐటి
## కవిత, పిఎ ఫోన్లు స్వాధీనం
## విమానంలో ఢిల్లీకి తరలింపు
## రాత్రంతా ఇడి కార్యాలయంలోనే..
## నేడు కోర్టులో హాజరుపరచనున్న అధికారులు
## 'సుప్రీం'కు అప్పీలు చేయనున్న కవిత

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితురాలిగా వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) అధికారులు శుక్రవారం సాయంత్రం నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేశారు. కవిత పిటిషన్‌పై శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో విచారణ సాగుతుండగానే ఇడి అధికారులు ఐటి అధికారుల సహకారంతో జూబ్లీహిల్స్‌లోని ఆమె ఇంట్లో సోదాలు నిర్వహించారు. నాలుగున్నర గంటల పాటు సోదాలు జరిపిన తరువాత సాయంత్రం 5గంటల 20 నిమిషాలకు కవితను అరెస్టు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆ వెంటనే ఇడి అధికారులు ఆమెను తమ వెంట తీసుకువెళ్లారు. కాగా కవిత అరెస్టు సందర్భంగా కెటిఆర్ ఆమె ఇంటికి చేరుకుని ఇడి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. సుప్రీం కోర్టులో విచారణ పెండింగ్‌లో వున్న సమయంలో కవితను ఎలా అరెస్టు చేస్తారని కెటిఆర్ ఇడి అధికారులను ప్రశ్నించగా వారు పట్టించుకోలేదు. కాగా రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లిన విమానంలో కవితను ఇడి అధికారులు ఢిల్లీకి తరలించారు. మరోవైపు సోదాల సందర్భంగా కవిత ఇంట్లో 16 సెల్‌ఫోన్లతో పాటు కీలక పత్రాలను అధికారులు జప్తు చేశారు. మరోవైపు తనిఖీల సందర్భంగా కవిత ఇంటి వద్ద ఎలాంటి గొడవలు చెలరేగకుండా వుండేందుకు గాను స్థానిక జూబ్లీహిల్స్ పోలీసులు భారీ బందోబస్తు చేబట్టారు. వీరితో పాటు సిఆర్‌పి ఎఫ్ పోలీసులుకూడా వారివెంట వున్నారు. >>2



ఇడి అధికారులు కవితను కారులో ఎయిర్‌పోర్టుకు తీసుకెళ్తున్న దృశ్యం



హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం ప్రధాని మోడీ రోడ్‌షో దృశ్యం

# ప్రధాని మోడీ వచ్చిన వేళ..

## మీర్జాలగూడ నుంచి మల్కాజ్‌గిరిదాకా భారీ రోడ్‌షో
## తండోపతండాలుగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు
## ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రధాని

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో బిజెపి దూకుడు పెంచింది. అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా అగ్రనేతలు ప్రచార బరిలోకి దిగారు. పదిరోజుల వ్యవధిలోనే తెలంగాణలో మరోసారి అడుగుపెట్టిన ప్రధాని మోడీకి బిజెపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మల్కాజిగిరి లోక్‌సభ స్థానం పరిధిలో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఓపెన్‌టాప్ జీప్‌లో కాషాయం టోపీధరించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మల్కాజ్‌గిరి అభ్యర్థి ఈటల రాజేందర్‌లతో కలిసి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. ఈ >>2

## నేడు నాగర్‌కర్నూల్‌లో విజయ సంకల్పసభ 7లో
## ప్రధాని మోడీ హాజరు



శుక్రవారం రంగారెడ్డిజిల్లా శాంతివనంలో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనంలో ఆచార్యులకు అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆధ్యాత్మిక సమ్మేళనంలో రాష్ట్రపతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి15:** విశ్వ శాంతి,మానవ కల్యాణం కోసం సాగుతున్న ప్రపంచ ఆధ్యాత్మిక సమ్మేళనం అద్భుతమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావనలు పెరిగితేనే భేదభావాలు లేకుండా... ప్రపంచం వసుధైక కుటుంబంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ,హార్ట్ ఫుల్‌నెస్ సంయుక్త ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హ శాంతి వనంలో జరిగిన వరల్డ్ గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవ్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విభిన్న మతాలు, సంప్రదాయాలు అనుసరించే గురువులు,స్వామీజీలంతా ఈ వేదికపైకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# ముస్లింలకు 4% రిజర్వేషన్లు అమలు చేస్తాం

- 'ఇఫ్తార్' విందులో సీఎం రేవంత్ రెడ్డి
- మైనారిటీ స్కూళ్లు, భవనాలకు నిధులు మంజూరు
- కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి15:** ముస్లింలకు 4శాతం రిజర్వేషన్ల అమలు జరిగేలా చూసే బాధ్యత మాది అని సిఎం రేవంత్‌రెడ్డి ముస్లిం సోదరులకు హామీ ఇచ్చారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు రద్దు చేయడం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోమ్ శాఖ అమిత్ షా వల్ల కాదని వ్యాఖ్యానించారు. శుక్రవారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం,ముస్లిం,క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. మైనారిటీ స్కూళ్లకు,రెసిడెన్షియల్స్ భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసిందని తెలిపారు. ఈ కార్యకమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

వంద రోజుల ప్రజాపాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించింది. ఇటీవల సౌదిలో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయిన రాజన్న సిరిసిల్ల జిల్లాకుచెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు సిఎం సహాయ నిధి నుంచి రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్ల కోనరావుపేట మండలంలోని బావుసాయిపేటకు చెందిన బొడ్డు బాబు మూడు నెలలకిందట బైరన్‌లో ప్రమాదవశాత్తూ చనిపోయారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లికి చెందిన 28 ఏళ్ల శశికుమార్ కూడా డిసెంబర్ నెలలో సౌదిలో జరిగిన రోడ్డు ప్రమాదంతో చనిపోయారు. సిఎం ఆదేశాలతో శశికుమార్,బాబు కుటుంబాలకు సిఎం సహాయ నిధినుంచి రూ.5లక్షల చొప్పున ఆర్థిక సాయం విడుదల చేసింది.



శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఇఫ్తార్ విందులో సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ఎంపి అసదుద్దీన్ ఒవైసి, కాంగ్రెస్ నేత షబ్బీర్ అలీ తదితరులు

# 'సాగర్'ను కాపాడండి

## స్పిల్‌వే గేట్ల వద్ద దెబ్బతిన్న గిర్డర్ బ్రిడ్జి
## తుప్పుపట్టిన ఇనుపరాడ్లు, రాలిపోతున్న సిమెంట్ దిమ్మెలు, హెచ్చరించిన ఎన్‌డిఎస్‌ఎ



**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ గరిష్ఠ వరద సంభావ్యత 27లక్షల క్యూసెక్కులు వుండే అవకాశం ఉందని దానికి అనుగుణంగా ప్రాజెక్టు స్పిల్‌వే ఆధునీకరణకు అత్యవసర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ (ఎన్‌డిఎస్‌ఎ) హెచ్చరించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వే గరిష్ఠంగా 15లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం తట్టుకొనే సామర్థ్యంతో నిర్మించారు. నాగార్జునసాగర్ చరిత్రలోనే 2009న అత్యధిక వరద ప్రవాహం వచ్చింది. ఆ సంవత్సరం ఎన్‌ఎస్‌పి నుంచి పదిలక్షల ఐదువేల కూసెక్కుల వరద ప్రవహించడంతో స్పిల్‌వే బకెట్ ఓగి పోర్షన్ శిథిలమైంది. ఎన్‌డిఎస్‌ఎ అధికారులు గతనెల 13న నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించి క్షేత్రస్థాయిలో డ్యాం స్థితిగతులను ప్రత్యక్షంగా పర్యవేక్షించి అధికారులతో సమావేశాలు నిర్వహించారు. టిఎస్‌జెన్‌కో(815 ఎండబ్ల్యు), ఎపి జెన్‌కో(50 ఎండబ్ల్యు) సంబంధించిన రివర్ బెడ్ పవర్ హౌజ్‌లను తనిఖీ చేసి నీటి లీకేజిలు గుర్తించారు. స్పిల్‌వే దెబ్బతిని తుప్పుపట్టిన ఇనుపరాడ్లు, రాలిపోతున్న సిమెంట్ దిమ్మెలను వెంటనే సరిచేయాలని ఎన్‌డిఎస్‌ఎ అధికారులు సూచించారు. స్పిల్‌వే ఒకటి రెండు గేట్ల వద్ద ఇనుప దూలాలతో కూడిన గిర్డర్‌బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్నదని త్వరగా దానిని త్వరగా మరమ్మతు చేయాలని ఎన్‌డిఎస్‌ఎ సూచించింది. నాగార్జునసాగర్‌లోని అనేక పియర్స్‌లో బీటలువారి ప్రాజెక్టు అస్థిత్వంను దెబ్బతీసేలా మారాయి. వీటిపై కూడా శ్రద్ధతీసుకోవాలని కెఆర్‌ఎంబికి సూచించారు.గ్లెసిటిస్ స్పిల్‌వేలో కూడా అనేక పెద్దపెద్దగుంతలు ఏర్పడినాయి. నాగార్జునసాగర్ మట్టి >>2




# ఎన్నికల షెడ్యూలు నేడే విడుదల

**న్యూఢిల్లీ, మార్చి 15:** సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడుతోంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూలును ప్రకటిస్తుంది. ఈమేరకు కేంద్ర ఎన్నికల సంఘం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతోపాటే ఆంధ్రప్రదేశ్, సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు పోలింగ్ తేదీలనుప్రకటిస్తున్నారు. ప్రస్తుతం లోక్‌సభకు జూన్16వ తేదీతో >>2

# సమగ్ర కులగణనకు ప్రభుత్వం అనుమతి

## ఇంటింటి సర్వే నిర్వహించాలని నిర్ణయం
## సర్వేకోసం రూ. 150 కోట్లు కేటాయింపు

**ఉత్తర్వులిచ్చిన ప్రభుత్వం, హైదరాబాద్, మార్చి 15,** ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి సర్వే నిర్వహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం శుక్రవారం జారీ చేశారు.

సమగ్ర కుల గణన కోసం జీవో ఎంఎస్ నంబర్ 26ను ప్రభుత్వం జారీ చేసింది. సమగ్ర కుల గణన నిర్వహించడానికి రూ. 150 కోట్లను కేటాయించినట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. సమగ్ర కులగణనలో భాగంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి పూర్తి సమాచారం తీసుకోనున్నారు. సామాజిక, విద్య, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, కుల గణను చేపట్టాలని జీవోలో స్పష్టం చేశారు. కులగణనను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎలా నిర్వహించాలి, ఎప్పటిలోగా పూర్తి చేయాలి.. ఎవరు నిర్వహిస్తారనే వాటిపై మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేయనున్నట్టు ప్రభుత్వం శుక్రవారం జారీ చేసిన జీవో ఎంఎస్ నంబర్ 26లో పేర్కొన్నారు.

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పార్టీలకు చెంపపెట్టు!

ఏ దేశంలో అయినా సరే రాజకీయ పార్టీలు అందులోనూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు సమాజంలోని వివిధ ప్రముఖులు, సంస్థలు, పారిశ్రామిక సంస్థలనుంచి విరాళాలు అందుతుంటాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఎవరికి ఎంతమొత్తం విరాళాలు అందించారన్నది ఇప్పటి వరకూ గోప్యంగానే సాగింది. ఎన్నికల సంఘానికి ఈ పార్టీలు అందించే అఫిడవిట్లలో కూడా కేవలం ఆడిట్ రిపోర్టులు మాత్రమే ఉంటాయి. అందువల్ల ఏ రాజకీయ పార్టీకి ఎంతమేర విరాళాలు ఏరూపంలో అందుతున్నాయి? ఎలాంటి వ్యక్తులనుంచి అందుతున్నాయి? పారిశ్రామికవేత్తలు ఉన్నారా? కార్పొరేట్ దిగ్గజాలనుంచి ఎంత మేర ఏ రాజకీయ పార్టీకి అందుతున్నది అన్న వివరాలు ఇప్పటివరకూ అత్యంత గోప్యంగానే సాగాయి. సుప్రీం కోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పుడు ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థలో కొంతమేర పారదర్శకత వచ్చిందని అంగీకరించాలి. అసలు ఈ వ్యవస్థనే రద్దుచేయాలని అందువల్ల ఎన్నికల బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని పరస్పర స్వార్థప్రయోజనాలకోసం ఈ విరాళాలు అందుతాయని, వీటిని రాజకీయ పార్టీలకు ఇవ్వడంద్వారా ఆ సంస్థలు, వ్యక్తులు అనుచిత లబ్ధిపొందడానికేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ వంటి సమాజాభ్యుదయ సంస్థలు, వ్యక్తులు దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతోనే ఈమొత్తం వ్యవహారం ఇప్పుడు బాహ్యప్రపంచానికి తెలిసింది. ఎన్నికల బాండ్లజారీ వ్యవస్థ అమలుకు వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకూ 11,671 కోట్లు విరాళాలుగా రాజకీయ పార్టీలు అందుకున్నాయి. ఒక లాటరీ కింగ్ ఒక్కడే 1358 కోట్ల మేర బాండ్లుకొనుగోలు చేసారంటే ఈ వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. తెలుగురాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థగా వెలుగొందుతున్న దిగ్గజం కూడా 966 కోట్లరూపాయలమేర బాండ్లు కొనుగోలు చేసింది. జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీలకు సైతం ఈనిధులు అందుతున్నాయి. ఎందుకోసం అంటే అనుచిత లబ్ధికోసమేనని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించిన పారిశ్రామిక దిగ్గజాలు సైతం ఈ బాండ్లను కొనుగోలుచేసాయి. ఒక్క బిజెపికే ఈ మొత్తంలో 6061 కోట్లు అందడటం, ఆ తర్వాత టిఎంసికి 1610 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి 1422 కోట్లు మొత్తంగా అందాయంటే ఏస్థాయిలో రాజకీయ పార్టీల విరాళాలకు డిమాండ్‌పెరిగిందో అర్థం అవుతుంది. ఇక ప్రాంతీయపార్టీలుగా బిజెడికి 776 కోట్లు, డిఎంకె 639కోట్లు, శివసేనకు 158 కోట్లు తెలంగాణలోని బిఆర్ఎస్‌కు 1215 కోట్లు, వైఎస్ఆర్‌సీకి 337 కోట్లు, టిడిపి 219 కోట్లు, ఇటీవలి కాలంలో ప్రజల్లోకి చొచ్చుకునిపోతున్న జనసేనకు 21కోట్లవరకూ వచ్చాయంటే ఈపార్టీలకు ఉన్న పలుకుబడి అవగతం అవుతున్నది. ఇప్పటివరకూ పారదర్శకత లేని ఈ వ్యవస్థకు సుప్రీం హుకుంతో ఒక్కసారిగా వ్యవస్థ ఉలిక్కిపడింది. సుదీర్ఘ కాలంపాటు విచారణసాగిన ఈకేసులో అసలు ఈ బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని చెల్లనేరదని అంతేకాకుండా తీసుకున్న విరాళాల వివరాలను ప్రజలకు తెలుసుకునే హక్కుసైతం ఉందని సుప్రీంచేసిన వ్యాఖ్యలు దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేసినట్లుగా ఉన్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన రాజకీయ పార్టీల్లో అత్యధికంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు, సోషలిస్టు పార్టీలు మాత్రమే ఉన్నాయి. వాటికి విరాళాలు సేకరించడం అనేది ఒక సిద్ధాంతంగా ఉండేదికాదు. రాను రాను వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్న రాజకీయ పార్టీలకు నిధులు, విరాళాలు కూడాఅత్యధికంగా అందుతున్నాయి. తద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత తమపై ఎలాంటి కేసులు, విచారణలు, దర్యాప్తులు ఉండకుండా జాగ్రత్తపడేందుకు కొంత అయితే, ప్రభుత్వపరంగా తమకు అందే సదుపాయాలన్నింటిలోను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరాఘాటంగా కొనసాగించుకునేందుకు మరికొందరు ఈ విరాళాలను ఇస్తున్నారు. విరాళాల రూపంలో ఇస్తున్న ఈవ్యవస్థను మరింత గోప్యంగా ఉంచేందుకుగాను ఎన్డీయేలోనే బీజం పడింది. అప్పటి కేంద్ర ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్‌జైట్లీ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన ఎలక్టోరల్ బాండ్లు పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల పేర్లను రహస్యంగా ఉంచేందుకు దోహదపడింది. సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసినా కూడా సమాధానాలు వచ్చేవిధంగా లేని ఈ బాండ్ల వ్యవస్థ ఇకపై చెల్లనేరదన్న తీర్పు రాజకీయ పార్టీలకు ఒకవిధంగా షాక్ వంటిదే. 2017లో ప్రారంభించిన ఈవ్యవస్థకు ప్రభుత్వ రంగంలో ఉన్న ఒక్కభారతీయ స్టేట్ బ్యాంకునే అధీకృత ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. సార్వత్రికఎన్నికలకు సిద్ధంఅవుతున్న తరుణంలో సుప్రీంతీర్పుతో బాహ్యప్రపంచానికి ఈ బాండ్ల వ్యవస్థగురించి తెలిసింది. ఎన్నికలప్పుడు ప్రచారానికి చేసేవ్యయాలు, నిర్వహణ, పార్టీ సమావేశాల వ్యయాలు వంటివాటికి వీటికి ఖర్చుచేస్తామని చెపుతున్న పార్టీలు సొంతభవనాలు కూడా అత్యాధునిక వ్యవస్థలతో నిర్మించుకుంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎక్కువమొత్తం విరాళాలు అందుతుంటాయి. అందులోనూ ఎన్డీయే కూటమిలో బిజెపికి గతంలో ఎన్నడూలేనంతగా విరాళాలు అందాయంటే వాటిలో పారిశ్రామికవేత్త ప్రయోజనాలే అత్యధికంగా ఉన్నాయన్నది తెలిసిందే. నిన్నమొన్నటివరకూ మీనమేషాలు లెక్కించిన ఎన్నికల సంఘం ఎట్టకేలకు తన వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో ఈ మొత్తం బయటపడింది. మొత్తం మీద ఏళ్లతరబడి గోప్యంగా కొనసాగుతున్న ఈ వ్యవస్థకు సుప్రీంకోర్టు తన తీర్పుతో చెక్‌పెట్టినట్లయింది.


> మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.
>
> గురునానక్



> వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.
>
> డార్విన్



# ప్రజావాక్కు



## ఉపాధ్యాయుల అక్రమ బదలీలు ఆపాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు అక్రమంగా సిఫార్సు బదలీలు చేపడుతోంది. ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా ఉపాధ్యాయ బదలీలకు ప్రభుత్వం పాల్పడుతోంది. ఈ విద్యాసంవత్సరం రేషనలైజేషన్ ఫలితంగా ఉపాధ్యాయులు తమ పోస్టులు కోల్పోయారు. దాని ఫలితంగా పని సర్దుబాటు పేరుతో సూదర ప్రాంతాలకు ప్రభుత్వం ఉపాధ్యాయులను బలవంతంగా పంపించింది. పోస్టులు కోల్పోయి పనిసర్దుబాటుతో ఉన్నఉపాధ్యాయులు తమకు అనుకూలంగా ఉన్న స్కూళ్లబదలీ అవుతామా దూరంగా ఉండే స్కూళ్లకు బదలీ అవుతామా అనే ఆందోళనలో ఉన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తమకు కావలసిన వారికి అక్రమ బదలీలు చేస్తూ కౌన్సిలింగ్ విధానానికి విఘాతం కలిగిస్తుంది. అవి కూడా పట్టణ ప్రాంతాలలో అధిక ఇంటి అద్దె అలవెన్సు లభించే ప్రాంతాలకు ఈ బదలీలను చేస్తున్నది. ఈ బదలీ సిఫార్సు ఆపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

**రోజురోజుకు** వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్‌వస్తువుల పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగులకు ప్రతి వంద నియమాకాల్లోఐదుశాతం రిజర్వేషన్‌సౌకర్యం కల్పించాలి. మహిళలపేరఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగుల భార్యల పేరును వికలాంగుల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలో 3500ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి వికలాంగుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

## నిధులు కేటాయించాలి

**తెలుగు** రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకవిశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీల్లో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్టు అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థి లోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్‌గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారిపట్టాయి. అభివృద్ధి, నాణ్యతలేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగ్‌లో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగావెనుకబడిపోతుండడం దురదృష్టకరం. పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెలోషిప్స్ రానివిద్యార్థులకు నెలకు రూ. 25వేల పీజీ విద్యార్థులకు నెలకు ఐదు వేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## నీటి కొరతను అధిగమించాలి

**ఎండాకాలం** మొదలై అప్పుడే నీటి సమస్యలు మొదలయ్యాయి. పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణకు అపారమైన సంపద అయిన 46531 చెరువులు కాకతీయుల జల సంకల్పంతో మొదలైన ఈబృహత్తర వారసత్వాన్ని మోస్తూ ప్రారంభించిన చెరువుల పూడికతీత ద్వారా దాదాపు30వేల చెరువులు పూర్తి అయినవి. కాబట్టి వాటిని నింపండి. తెలంగాణకు ఉండే ప్రత్యేకతచెరువులు కూడా20నుండి 25టిఎంసిల సామర్థ్యంతో ఉండేవి. కాబట్టి వాటిని నింపితే వేల ఎకరాల సాగు సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఇవ్వాల దక్షిణ తెలంగాణ ఎండిపోయే పరిస్థితి ఉన్నది. నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## అతిక్రమిస్తున్న రూల్స్

**ట్రాఫిక్‌రూల్స్** బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది. ఈ అవకతవలకపై దృష్టిపెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఎన్నాళ్లీ కంచి గరుడ సేవ?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండా మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరగుకాక తప్పదు.**

దామెర్ల సాయిబాబ

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణ తరగతులంటారు. పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు. బహిరంగ సభలకు జనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతం భత్యంలేని ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు అనుకునే వారిసంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇళ్లు ఒళ్లూ గుల్లచేసుకొంటున్నారు. అయినా ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రులుగా ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగినవారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చిదిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం పొందగలిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాల తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం, ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకుల ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు. పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ, మండల స్థాయి పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపికచేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాలకోసమే అన్వేషణ. ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్పప్రజలకు, పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ విషవలయంలోకి రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆవైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధం లేనివారునేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. వార్డు మెంబర్‌గా కూడాపోటీ చేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఇదేదో కొత్త విషయంకాదు. అందరికి తెలిసిందే. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది. ప్రత్యర్థిపార్టీలోఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీమార్చి అధికారంవైపు మొగ్గుచూపుతున్నారు. ఈశిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలుఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజాసేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలుకూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమవ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారిని ఎన్నికల్లో దింపేందుకు తమ వంతుకృషి చేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీలు మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమం అంటూ కార్యకర్తలతో అన్ని పార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంత మంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా? వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నో వాస్తవాలు తెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదేపరిస్థితి నెలకొనిఉంది. ఇక క్రమశిక్షణఅన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతిబీరకాయలోని నీతిచందంగా మారిపోయింది. ఒక్కవిషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడే కదా అని సర్దుకుపోతే మళ్లీ మళ్లీ ఇవి జరుగుతూనే ఉంటాయి. పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతి కాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైనపార్టీలు, నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యం వచ్చింది. ప్రతినాయకుడిపార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరు నేతలే. తాజాగా దేశంలో జరుగబోతున్న ఎన్నికల సందర్భంగా ఈ పార్టీమార్పులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పని లేదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ వారె వరో? వారి చరిత్రఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి. పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీపరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. •

## ఒక్క మాట

# పౌరసత్వ చట్టం అమలు సబబే!


కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల భారతీయ జనతాపార్టీ తీసుకువచ్చిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చింది. తరతరాలుగా పాక్, బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో మైనారిటీలు చాలా బాధలకు గురవుతున్నారు. వారి స్వేచ్ఛకు ఆటంకం కలుగుతోంది. హక్కులు అనుభవించలేకపోతున్నారు. ఈ దిశలో భారత్ వారిని అక్కున చేర్చుకోవటంలో తప్పేముంది. మానవతా దృక్పథంతోనే బిజెపి ఈచట్టం చేసింది. వాళ్లు ఆయాదేశాలలో అణచివేయబడుతున్నారు. వారి బాధలు, ఇక్కట్లు చూడలేక వాళ్లకు భారత పౌరసత్వం ఇవ్వడానికి చట్టంచేసింది. అలాగే ఈ చట్టంలో మహమ్మదీయులకు కూడా అవకాశం కల్పించి ఉంటే బాగుండేది. వాళ్లు భారత పౌరసత్వం తీసుకోవచ్చు అనిచెబుతూ ఈ చట్టంలో వాళ్లని తప్పించడం ఒకటే లోపం. ఏదో కారణాల వలన ఆయా దేశాలకు వెళ్లిన క్రైస్తవులు, బౌద్ధులు, పార్శీలు, హిందువులు తిరిగి భారత్‌లో కలవటం, భారత్‌లో ఉండే మతసహనం, స్వేచ్ఛ వారికినచ్చి భారత పౌరసత్వం పొందుతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం గమనించే వారికి న్యాయం చేసింది. ముస్లిం వాళ్ల మత స్వేచ్ఛకు అనుగుణంగానే ఆయా దేశాలలో ఉన్నవారు వారికి వచ్చినముప్పేమీ లేదు. ముఖ్యంగా హిందువులు, క్రైస్తవులు, వివక్షకు గురవుతున్నారు. హిందూ లేదా క్రైస్తవ అమ్మాయిలను బలవంతంగా వివాహం చేసుకోవడం, ఎత్తుకుపోవడం వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాలలో చూస్తున్నదే. పాక్‌లో గతంలో ఒకే హిందువు డానీష్ కనేరియా మాత్రమే క్రికెట్‌లో ఉన్నాడు. తరువాత మరో హిందువు కాని, క్రైస్తవుడు కాని లేరు. ఆ బాటలోనే బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో ఒక్క హిందువు కాని క్రైస్తవుడు కాని కనపడరు. పాక్‌లో ఈ మధ్యకాలంలో ఎవరూ అగుపడటం లేదు. అంటే వాళ్లలో ప్రతిభ ఉన్నా, అక్కడి ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. భారత్‌లో అటువంటిది ఏమీలేదు. అన్నిమతాల వారికి ప్రతిభ ఉంటే వెలుగులోకి వస్తున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు. క్రీడలలో మనం ఇది చూస్తున్నదే. ఆటలలోనే ఈ విధంగా చిన్నచూపు ఉంటే, ఇక వారి హక్కులకు అక్కడి దేశాలు ఏ మాత్రం విలువ, గౌరవం ఇస్తున్నాయి. భారత్‌లో హిందువు కాని, ముస్లిం కాని, క్రైస్తవులు కానీ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. మతస్వేచ్ఛ, మత సహనం, సామరస్యం ఇక్కడ ప్రధానం. అన్ని మతాల వాళ్లు కలిసి ఉంటారు. వారి వారి ప్రార్థనా స్థలాలకు కూడా వెళతారు. అదే ఆయా దేశాలలో ఇటువంటి సహనం లేదు. కొన్ని కట్టుబాట్లతో వాళ్ల ఇష్టాయిష్టాలను హరించి వేశారు. అది తాళలేకనే చాలా మంది భారత్‌వైపు చూశారు. భారత్‌లోకి వచ్చారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం గమనించి వారి ప్రయోజనాలను కాపాడాలి. వారి హక్కులకు భంగం వాటిల్లకూడదని వారికి భారత్‌లో ఉండటానికి, ఆస్తులు కొనుగోలు చేయడానికి, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి బిజెపి ప్రభుత్వం పౌరసత్వం చట్టంతెచ్చింది. ఇందులో భయపడవలసిన విషయం ఏముంది? మన భారతీయులు ఎంతో మంది ప్రస్తుతం వివిధ దేశాలలో పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి పౌరసత్వం రావాలి అంటే కొన్ని యేళ్లుపడుతుంది. కాని మనదేశంలో నిర్దిష్టంగా కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటే వారికి భారతపౌరసత్వంఇస్తున్నారు. అటువంటిదే ఈ సిటిజన్ అమ్మెండ్‌మెంట్ యాక్ట్ (సిఎఎ). ఇది ఎన్నికల స్టంట్ అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అది వాటికి మామూలే. వివిధ సంస్కరణలు చేయమంటారు. చేస్తే గగ్గోలు పెడతారు. 370 ఆర్టికల్‌పై అదే విధంగానే విమర్శ. కాని ప్రజాప్రయోజనాల దృష్ట్యా బిజెపి విమర్శలు సహించి, అమలు చేసింది. ప్రతి దానికి అడ్డు చెప్పడం కొన్నిపార్టీలకు అలవాటే. ఏదిఏమైనా పౌరసత్వ చట్టం వీగిపోదు. •

# సమాజ గతికి చోదకశక్తి పుస్తక పఠనమే!

డాక్టర్ నీలం సంపత్

కాలం వాయువేగ, మనోవేగాలను మించిన వేగంతో మారుతోంది. సమాచార సేకరణ కోసం, విజ్ఞాన సముపార్జన కోసం, వ్యక్తిత్వ వికాసం కోసం, తమ జీవిత లక్ష్యాల సాధన కోసం ఎంపిక చేసుకున్న మార్గాల్లో విజయవంతంగా పయనించడానికి అవసరమైన తోడుగా కొనసాగే పుస్తకపఠనంపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. యాభై అరవై ఏళ్ల క్రితం కాసింత చదువరులైన వారి ప్రతి ఇంట్లో దినపత్రికలూ, ఆర్థిక వెసులుబాటును బట్టి వారపత్రికలూ, మాసపత్రికలు సైతం కనబడేవి. తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఇంట్లో పెద్ద బాలశిక్షతోపాటు ఇంగ్లీష్ తెలుగు భాషలకు సంబంధించిన శబ్దకోశాలు, వ్యాకరణ పుస్తకాలు, పురాణాలు, ఇతిహాస గ్రంథాలు, నవలలతోపాటు వారు అవలంభిస్తున్న మతానికి సంబంధించిన పవిత్ర మత గ్రంథాలు సైతం బుక్ షెల్ఫ్‌లలో కనపడితమ దర్పాన్ని ప్రదర్శించేవి. చివరకు ఆ రోజుల్లో ప్రయాణాలు చేసేటప్పుడు సైతం ప్రతి చదువరి చేతిలో అనివార్యంగా దినపత్రిక లేదా మరోమ్యాగజైన్ లేదా పుస్తకం హస్త భూషణంగా కొనసాగేది. మానజీవనం నుండి పుస్తకాలు కనుమరుగయ్యే పెనుప్రమాదం ముంచుకొస్తోంది. వాటి స్థానంలో వచ్చిన ఇంటర్‌నెట్ ఆర్టిఫీషియల్ ఇంటలీజెన్స్ ఊపిరిగా ఐదుగెగా బెట్లూ, అంతకు మించిన వేగంగా ఆండ్రాయిడ్ ఫోన్లూ, ట్యాబులూ, కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లోనికి చొరబడి పుస్తక పఠనం అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. మొబైల్ ఫోన్లే హస్తభూషణంగా మారి ముఖపుస్తకం మోజు పడుతున్న మెజార్టీ రీడర్ల అసలు పుస్తకాలను కాదని ఆన్‌లైన్ వలలోపడి విలవిల్లాడుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. పిల్లల జీవితాల్లో తొలి బడిగా భావించే అమ్మబడిలోనే నాన్నతోడుగా అక్షరాభ్యాసం ప్రారంభమైన క్షణం నుండి అత్యున్నత మానవీయ, నైతిక విలువలను అందించే బొమ్మల కథలతో కూడిన చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి మ్యాగజైన్‌లను బాల్యం నుండే పిల్లలు చదివేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ముందుగా తల్లి దండ్రులదే. ఆ తర్వాత పాఠశాలల్లో ఉపాధ్యాయులదేనని చెప్పక తప్పదు. మనో విజ్ఞానశాస్త్ర నియమాల ప్రకారం పుస్తక పఠనం ఐదు జ్ఞానేంద్రియాలను ఉత్తేజపరిచి చదువరుల మేధోవికాసానికి, మనోవికాసానికి బాటలు వేస్తుంది. మానవ జీవన పరిణామ క్రమంలోతుల్లోకి తొంగి చూసి గత చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా వర్తమానంలో అత్యుత్తమ మానవులుగా ఎలా జీవించాలో తెలియజేస్తూ భవిష్యత్‌లో మరింత గొప్ప ఆదర్శవంతమైన జీవితాలను గడవడానికి అవసరమైన పునాదులను వేసే శక్తి పుస్తక పఠనానిదే. వినోదం కోసం, విజ్ఞానం కోసం, మానసిక ఉల్లాసం కోసం గతంలో పుస్తక పఠనమే ఏకైక ఆధారంగా వుండేది. కాని ఇప్పుడా స్థానాన్ని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నాయనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. సోవియట్ యూనియన్లో ఓ వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టిన అమ్మ నవలా రచయిత మక్సీ



మ్ గోర్కీ మాటల్లో నేను చదివిన పుస్తకాలు నా మనస్సుకూ, హృదయానికి రెక్కల నిచ్చాయి. నేను బురద నుండి బయట పడడానికి ఎంతో తోడ్పడ్డాయి. పుస్తకాలు చదవకపోతే నాచుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండే వాడిని, విశాలమైన ప్రపంచ దృశ్యాలను నా ముందు పరిచాయి కాబట్టే ఆ పుస్తక పఠనం ద్వారానే నేను స్థాయికి ఎదిగానని చెప్పడం పుస్తకపఠనం సామాన్య వ్యక్తులను సైతం గొప్ప మేధావులుగా తీర్చిదిద్దుతుందనే సత్యం తేటతెల్లమౌతోంది. మానవ నాగరికత పరిణామ క్రమంలో అడుగడుగునా ఆ కాలపు మానవులు తమ మనుగడను సుస్థిరం చేసుకోవడానికి ఉపయోగించుకున్న ఆచారవ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు తమ వికాసానికి అవరోధంగా నిలిచిన అనేక సామాజిక బుగ్మతలపై పోరాడిన తీరు తెన్నులను, అందుకు ఎంపిక చేసుకున్న విధానాలను చరిత్ర అధ్యయనం ద్వారానే తెలుసుకునే అవకాశమున్న నేపథ్యంలో చరిత్ర గతిని తెలుసుకోవడం కోసం పుస్తక పఠనం అనివార్యంగా భావించక తప్పదు. భారతీయ వారసత్వం, సంస్కృతీ సాంప్రదాయాల ఔన్నత్యంతో పాటు శాస్త్రీయ విజ్ఞానంలో సాధించిన అద్భుత చారిత్రక విజయాలను సింహావలోకం చేసి రేపటి తరానికి వెలకట్టలేని వారసత్వ సంపదగా అందించాలంటే బుక్ రీడింగ్ ఏకైన మార్గంగా భావించ తప్పదు. బ్రిటిష్ పాలకుల సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఐరోపా, యూరప్ దేశాలలో జరిగిన స్వాతంత్ర్య పోరాటాలను, తద్వారా సాధించిన విజయగాథలనూ గ్రంథాలయ ఉద్యమం ద్వారా దేశ ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతులుగా మార్చి స్వాతంత్ర్య సాధన కోసం సంసిద్ధులను చేసిన క్రమం బహిరంగ రహస్యమే. మానవ మేధస్సుచే ఆవిష్కరించబడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ద్వారా సృష్టించబడిన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, దాని అద్భుత సృష్టిగా రూపుదాల్చుకున్న ఆర్టీ ఫీషియల్ ఇంటలీజెన్స్‌ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోవడం ద్వారా సామాజిక నిర్మితినీ, నాగరికత పరిణామక్రమంలో భాగంగా మానవాళి తమను తాము మరింత మంచి మానవులుగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన మేరకు విద్యా సముపార్జన కోసం, అద్భుతమైన కెరీర్‌ని ఎంపిక చేసుకొని దానిని సాధించడం కోసం, పరిశోధనల కోసం సదరు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచార సేకరణ, విశ్లేషణ ద్వారా సమగ్ర ప్రణాళికల రూపకల్పన జరగాల్సిందేననే దానిపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారమేలేదు. అయితే ఈ నేపథ్యంలో ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధిచెంది గదికో ప్లాస్మా టి.వి. మనిషికోఐఫోన్, అత్యంత వేగవంతమైన ఇంటర్‌నెట్ సదుపాయం అందుబాటులో వున్నప్పటికీ పుస్తక పఠనంపట్ల వారిఆసక్తి చెక్కుచెదరలేదనడానికి వారింట్లో షెల్ఫ్‌లలో కుప్పలు కుప్పలుగా కొలువు తీరిన పుస్తకాలే ఉదాహరణగా చెప్పక తప్పదు. ప్రతి విషయంలో వేలం వెర్రిలా ప్రాచ్య, పాశ్చాత్య నాగరితకలను అనుకరించే భారతీయులు పుస్తకపఠనం విషయంలో వారు చూపుతున్న శ్రద్ధాసక్తులను గమనించి ఆచరిస్తే మంచిదనే బుద్ధి జీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఆధునిక ప్రపంచంలో పుస్తక పఠన ప్రయోజనాలు ఈతరం పిల్లలకు చేరాల్సిన బాధ్యతలో భాగంగా పాలకులు పుస్తక పఠనాన్ని అనివార్యంగా పాఠ్యప్రణాళికలో చేరాల్సిందే. అదే విధంగా దేవాలయాలకు మించి గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధి కోసం సమృద్ధిగా నిధులను కేటాయించాలి. అన్ని విద్యా సంస్థల్లోనవిద్యార్థుల్లో బుక్ రీడింగ్‌నీ, విశ్లేషణనూ, రివ్యూ రైటింగ్‌ను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులుగా మంచి పుస్తకాలనే అందించాలి. •

# వివాదానికి అతీతంగా పౌరసత్వ సవరణ చట్టం

## ఒక స్వతంత్ర దృక్పథం

పౌరసత్వ (సవరణ) చట్టం డిసెంబర్ 2019లో ఆమోదించబడినప్పటి నుంచి భారతదేశంలో కీలకమైన చర్చనీయాంశమైన చట్టంగా ఉద్భవించింది. ఇది తీవ్రమైన చర్చలను రేకెత్తించింది. విస్తృతమైన నిరసనలకు దారి తీసింది. పొరు గున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని వేగవంతం చేయడానికి రూపొం దించిన ఈ చట్టం మద్దతు మరియు వ్యతిరేక తను ఎదుర్కొంది. నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటీ జన్స్ నుంచి విడదీయబడిన సిఎఎ ని స్వతం త్రంగా చూడటం, దానికి వ్యతిరేకంగా నిరసనలతో ముడిపడి ఉన్న తప్పుడు సమాచారాన్ని గుర్తించడం చాలా కీలకం. సిఎఎలో ఎన్ఆర్సికి సంబంధించి ఎటువంటి నియమాలు లేనందున, ఈ చట్టం చుట్టూ ఉన్న సంక్లిష్టతలను విప్పడానికి సమాచార చర్చలను ప్రోత్సహించడం చాలా అవసరం.

పౌరసత్వ సవరణ చట్టాన్ని అర్థం చేసుకోవడంలో ప్రాథమిక అంశం ఏమిటంటే దానిని జాతీయ పౌరుల రిజిస్టర్ నుంచి విడిగా పరిగణించడం. 2019 గందరగోళ సంఘటనలతో తప్పుడు సమాచారం ముఖ్యమైన పాత్ర పోషించింది. అపోహల ఆధారంగా ప్రజలను వీధుల్లోకి నడిపించింది. సిఎఎ, ఎన్ఆర్సిలు విభిన్నమైన అంశాలు అని గుర్తించడం చాలా అవసరం. వాటిని కలపడం వాటి యొక్క సారాంశాన్ని అస్పష్టం చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అవగాహనతో కూడిన చర్చల కోసం వాదించడం, అపోహలను తొలగించడం, నిరసనలు ఖచ్చితమైన అవగాహనతో ఉండేలా చూసుకోవడంలో కీలకం. భారతదేశం బలమైన హిందూ మెజారిటీ దేశంగా, పొరుగు దేశాల నుంచి హింసించడబడిన మతపరమైన మైనారిటీలకు అభయారణ్యంగా నిలించింది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తీవ్రమైన హింసను ఎదుర్కొంటున్న హిందువులు, సిక్కులు. బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు సిఎఎ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంది. ముస్లింలను మినహాయించడం భారతతీయ సమాజంలో వారిని అట్టడుగున ఉంచే ప్రయత్నం కాదు. అయితే పొరుగు దేశాలలో అదేస్థాయిలో హింసను మెజారిటీ ముస్లిం జనాభా ఎదుర్కోలేదు అని గుర్తిస్తుంది. ముస్లింకు పౌరసత్వాన్ని సహజీకరణతో సహా ప్రత్యామ్నాయ మార్గాలు అందించబడ్డాయి.

పొరుగు దేశాలలో ప్రత్యేకించి పాకిస్థాన్‌లో మైనారిటీలను హింసించడం వల్ల ఉత్పన్నమయ్యే సంభావ్య సంక్షోభాల గురించిన ఆందోళన చెందవలసి ఉంది. ఈ సమస్యను మానవతా దృక్పదతో సంప్రదించడం చాలా అవసరం, మత మార్పిడి, మహిళలపై దౌర్జన్యాలు ఆ దేశాలలో ప్రబలంగా ఉన్నాయి. సిఎఎ మత మార్పిడి సంబంధిత అఘాయిత్యాలను ఎదుర్కొన్న వారికి ముఖ్యంగా మహిళలకు ఒక మార్గాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. వారికి భారతదేశంలో ఆశ్రయం మెరుగైన జీవితానికి అవకాశం కల్పిస్తుంది.

భారతదేశం పౌరసత్వ సవరణ చట్టం సంక్లిష్టతలతో పోరాడుతున్నందున దానికి సూక్ష్మంగా సంప్రదించడం చాలాముఖ్యం. చట్టాన్ని ఎన్ఆర్సి నుంచి స్వతంత్రంగా చూడాలి. తప్పుడు సమాచారం వెదజల్లకుండా సమిష్టి ప్రయత్నాలు చేయాలి. హింసించబడుతున్న హిందూ మైనారిటీలకు స్వర్గధామంగా భారతదేశం పాత్రను గుర్తించడం, సంభావ్య సంక్షోభాల ఆందోళనలను మావతా దృక్పథంతో పరిష్కరించడం చాలా అవసరం. సమాచార చర్చలను ప్రోత్సహించడం ద్వారా విలువలు, సానుభూతితో దేశం సిఎఎ అమలును ముందుకు జరిపించవచ్చు.

**- ఇన్షా వార్సీ**

**ఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనం**

**జామియా మిలియా ఇస్లామియా**

# కొత్త ఓటర్లు,యువ జనాభాపై బిజెపి ఫోకస్



**న్యూఢిల్లీ, మార్చి 15:** సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువకులు, ఇప్పటికే ఓటరుకార్డులుపొందినయువతకు బిజెపి గ్యాలం వేస్తోంది. వీరికోసం ప్రత్యేకించి లఘు విడియోలను రూపొందించి మోడీ ప్రభుత్వ కార్యాచరణలు, కొత్తకార్యాచరణలను వారికి

## పెహలా వోట్ మోడీకో వెబ్ సైట్‌ప్రారంభం

అవగా హన పెంచేందుకు ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తోంది. విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్, స్టార్టప్స్ వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు పార్టీ నాయకులు చెపుతున్నారు. అధికార పార్టీ ఇందుకోసం సోషల్‌మీడియాను విస్తృతంగా వినియోగిస్తోంది. ఇందుకోసం పార్టీ పరంగా "పెహలావోట్‌మోడీకో డాట్ బిజెపి డాట్ ఆర్గ్" అన్న వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. ఎన్నికల్లో యువత మద్దతును సాధించేందుకు ఎక్కువ కృషిచేస్తోంది. దేశంలో యువజనాభాయే 44కోట్లకుపైగా ఉంది. మరీ ముఖ్యంగా 45 ఏళ్లలోపు ఉన్నవారయితే మూడొంతులవరకూ ఉన్నారు.వీరిలో ఓటు హక్కు పొందినవారు కూడా 50శాతానికిపైగా ఉన్నట్లు అంచనా. వీరి ఓట్లను కూడా రాబట్టుకోగలిగితే అబ్‌కీబార్ చార్ సౌపార్ అన్న నినాదానికి సార్థకత చేకూరుతుందని బిజెపి బలంగా విశ్వసిస్తోంది. పైగా శనివారమే ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుండటంతో ఎన్నికల్లో మరింత విస్తృత ప్రచారానికి బిజెపి ఎన్డీయే కూటమి పార్టీలు శ్రీకారం చుట్టాయి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియాను ప్రధానంగా ప్రచారంచేస్తోంది. దేశంలో ఇప్పటివరకూ లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయని, 100కుపైగా యూనికార్న్‌లు ఏర్పడ్డాయన్న అంశం ప్రజల్లోకి తీసుకెళుతోంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో మొత్తం విద్యా వ్యవస్థనుప్రక్షాళన చేసామన్న సంకేతాలు పంపిస్తోంది. అలాగే 390 కొత్త యూనివర్సిటీలు, ఏడు ఐఐఎంలు, ఏడు ఐఐటిలు, 15 ఎఐఐఎంలు గడచినపదేళ్లలోనే సాధించామన్న అంశాన్ని యువ ఓటర్లలోకి తీసుకెళుతోంది. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా ఖేలో ఇండియాను తీసుకొచ్చామని, అలాగే టార్గెట్ ఒలింపిక్ పోడియమ్ స్కీమ్ (టాప్స్)ను ప్రవేశపెట్టామని, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందేభారత్ రైళ్లు, వివిధ విదేశీ ఓడరేవులోతో లింకులు వంటి వాటితో భారత మౌలికవనరుల రంగం పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు చెపుతోంది. సౌరవిద్యుత్ కెపాసిటీలో గడచిన పదేళ్లలోనే 2300శాతం వృద్ధిని సాధించామని, జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించగలిగిన అంశాన్ని ప్రచారాస్త్రంగా చెపుతోంది. చంద్రాయన్3, మంగల్‌యాన్, ఆదిత్య ఎల్‌వన్ స్పేస్ మిషన్లు కూడా యువతను కట్టిపడేసే విధంగా ఎన్డీయే కూటమి ప్రచారాస్త్రాలుగా మారుస్తోంది. ఆరునెలల ప్రసూతి శెలవులు,33శాతం మహిళా రిజర్వేషన్, బేటీ బచావో, బేటీ పఢావో వంటిపథకాలను హైలెట్‌చేస్తూ ప్రచారంలోనిమగ్నమవుతోంది. వీటన్నింటితోనూ యువతను,మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునేవారిపై బిజెపి ఫోకస్ పెంచింది.

# ఎన్నికల బాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు?

## ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 15:** ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్‌పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బిఐ తమకు సమర్పించలదేని ఇసి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడంలేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే



పేర్కొన్నాం. మీరు ఎందుకు ఇవ్వలేదు అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ప్రశ్నించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఇసికి అందచేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది. ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇసి గతంలో రెండుసార్లు సీల్డ్‌కవర్‌లో సమర్పించింది. అయితే ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత అయిదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఇసికి అందచేయాలని ఎస్‌బిఐని ఆదేశించిన సుప్రీం అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఇసికి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టును ఆశ్రయించింది. గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఇసి ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇసికి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.



# మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు

## కర్ణాటక మాజీ సిఎంపై పోక్సో కేసు నమోదు

**బెంగళూరు, మార్చి 15:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యద్యూరప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత నెలలో బెంగళూరులోని తన నివాసంలో మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలపై అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 81 యేళ్ల యద్యూరప్ప తన కుమార్తెపై అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ కోరుతూ సిట్‌ను ఏర్పాటు చేయాలంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం జరిగిన తర్వాత యద్యూరప్ప క్షమాపణలు చెప్పారని, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదుతో అధికారులు యద్యూరప్పపై కేసు పెట్టారు. బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టంలోని సెక్షన్ 8 (లైంగిక వేధింపులకు పాల్పడటం), ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354(ఎ) (లైంగిక వేధింపు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై మాజీ సిఎం స్పందించారు. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తన కూతురిని తీసుకొని తన వద్ద వచ్చారని చెప్పారు. వారు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దీంతో తాను ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇంత జరిగినా వారు తనకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థంకావడంలేదని యద్యూరప్ప అన్నారు. వారి ఇబ్బందులు చూడలేక కొంత డబ్బు కూడా ఇచ్చినట్లు వివరించారు.

# బెంగాల్‌లో తృణమూల్‌కు షాక్: ఇద్దరు సిట్టింగ్ ఎంపిలు బిజెపిలోకి

**కోల్‌కత్తా, మార్చి 15:** లోక్‌సభ ఎన్నికలకు వివిధ పార్టీల్లో టికెట్లు రాని అభ్యర్థులు,సిట్టింగ్‌లు వెనుకాముందూ చూడకుండా పార్టీలు మారిపోతున్నారు. ప్రస్తుతం కోల్‌కత్తాలో ఇదే కొనసాగుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసారిగా షాక్ తగులుతోంది. ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి తమ్ముడు దివ్యేందు అధికారి బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. సువేందు సోదరుని తోపాటు టిఎంసి బారక్‌పూర్ ఎంపి అర్జున్ సింగ్ సైతం అధికారపార్టీని వీడి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. 2021 అసెంబ్లీఎన్నికల్లోనే సింగ్ టిఎంసిలోలో చేరారు. ఇక దివ్యేందు అయదితే ప్రస్తుతం టిఎంసి ఎంపిగా తమ్లుక్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. అంతకుముందు టిఎంసి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే తపస్



రాయ్ కూడా బిజెపిగూటికి చేరిపోయారు. పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసి బిజెపిలో చేరుతూ తాను పార్టీ మారడానికి కారణం టిఎంసి అధినేత్రి మమత బెనర్జీ, ఆపార్టీ అనుసరిస్తున్న విధానాలేనని విమర్శించారు. ఇడి అధికారులు తపై చేసిన దాడిలో తనను ఎంతమాత్రం టిఎంసి పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఉత్తర బెంగాల్ పర్యటనలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈప్రాంతాలన్నింటిపైనా మంచిపట్టు ఉన్న వారు కావడం వల్లనే ఇద్దరు సోదరులను బిజెపి తనవైపు లాక్కుంటున్నది. ఉత్తర బెంగాల్ ప్రజలు నిరంతరం ప్రధాని మోడీతోనే ఉంటారని సువేందు ఈ సందర్భంగా ప్రకటించారు. మొత్తం 20 నియోజకవర్గాలకు అభ్యర్థులపేర్లను ప్రకటించిన టిఎంసి బారక్‌పూర్ స్థానానికి మాత్రం ప్రకటించలేదు. దీనితో నిరాశచెందిన సింగ్ తన సోషల్ మీడియా ఖాతా ప్రొఫైల్‌ను కూడా మార్చేసి మళ్లీ మోడీయే తథ్యం అన్న నినాదాన్ని పోస్టుచేసారు.

# దేశంలోనే తొలి అండర్ వాటర్ రివర్ మెట్రో ప్రారంభించిన ప్రధాని

**కలకత్తా, మార్చి 15:** దేశంలోనే నీటి అడుగున నడిచే తొలి మెట్రో మార్గాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. కోల్‌కత్తా లోని ఎస్ప్లానేడ్ నుంచి హౌరా మైదాన్ వరకు దేశంలోనే తొలి అండర్ రివర్ మెట్రో సర్వీసు ప్రారంభమైంది. ఈ మార్గంతో పాటు రూబీ-గారియా, తరటాలా-మజెర్ హట్ అనే మరో రెండు మార్గాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అండర్ వాటర్ మెట్రోలో ప్రయాణించారు. ప్రధానిని చూసేందుకు ఉదయం నుంచే ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ వద్ద గుమి గూడారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, ప్రతిపక్షనేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మంజుదార్ పాల్గొన్నారు. ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ నుంచి అనేక మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత విద్యార్థులతో హుషారుగా, ఉల్లాసంగా సంభాషించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

'ఇది కలకత్తా ప్రజలకు చాలా ప్రత్యేకమైన రోజు. నగరంలో మెట్రో బాగా అభివృద్ధి చెందింది. ఇది కమ్యూ నికేషన్ వ్యవస్థను వేగవంతం చేస్తుంది.ట్రాఫిక్ రద్దీని తగ్గి స్తుంది.' అని అన్నారు.



# పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ప్రకటన తీవ్రంగా తప్పుబట్టిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) విషయంలో అగ్రరాజ్యం అమెరికా ప్రక టనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ విష యం భారత అంతర్గత విషయమని స్పష్టం చేసింది.ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ 2019కుచెందిన పౌరసత్వ సవరణ చట్టం దేశానికి సంబంధించిన అంతర్గత విషయమని, ఇది దేశసమగ్ర సంప్రదాయాలకు, మానవ హక్కుల విషయంలో తమ దీర్ఘకాల నిబద్ధతకు అనుగుణంగా రూపొందించి నట్లు వెల్లడించారు. ఆఫ్గా నిస్థాన్, పాకి స్థాన్, బంగ్లాదేశ్‌లో హింసకు గురై 2014 వరకు భారత్‌కు వలస వచ్చిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీ, క్రైస్తవ వర్గాలకు చెందిన మైనారి టీలకు భారత పౌరసత్వం, భద్రతకల్పించే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈచట్టం ఏ పౌరుడి హక్కులను తొలగించదని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పౌరసత్వ సవరణ చట్టం పౌరసత్వం ఇవ్వడం, పౌరసత్వం తీసివేయడం గురించి కాదని అన్నారు. ఇది అందరికీ అర్థం కావాలన్నారు.

'ఇది ఏ దేశపు జాతీయత లేని వ్యక్తి సమస్యను పరిష్కరిస్తుంది. మానవ హక్కులకు మద్దతు ఇస్తుంది. మానవ గౌరవాన్ని అందిస్తుంది' అని పేర్కొన్నారు.

## జపాన్‌లో భూకంపం.. అణు ప్లాంట్ మూసివేత

**టోక్యో, మార్చి 15:** జపాన్‌లోని ఫుకుషిమాలో భూకంపం వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు అణుకేంద్రాన్ని మూసివేశారు.జపాన్ అణుకేంద్రం ఉన్న పుకుషిమా ప్రాంతంలో మరోసారి భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.8గా నమోదైంది.ఫలితంగా అక్కడ ఉన్న అణు విద్యుత్ప్లాంట్‌ను తాత్కాలికంగామూసివేశారు. 2011లో వచ్చిన సునామీ కారణంగా ఇది తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 'ప్రస్తుతం ఏఎల్‌పీఎస్ ట్రీటెడ్ వాటర్ డిశ్చార్జ్ కేంద్రంలో ఎటువంటి సమస్య తలెత్తలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్లాంట్‌ను మూసి వేశాం' అని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో)శుక్రవారం ఎక్స్‌వేదికగా వెల్ల డించింది. ఈ నిర్ణయంతో దైచీ అణు విద్యుత్తు కేంద్రం నుంచి వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదలచేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది.ఇక్కడ ఎటువంటి రేడి యేషన్ లీకులను గుర్తించలేదని టెప్కో చెబు తోంది. మానిటరింగ్ పోస్టులో రీడింగ్స్ కూడాసాధారణంగా ఉన్నట్లు పేర్కొంది.గతేడాది ఆగస్టులో టెప్కో ఇక్కడినుంచి శుద్ధి చేసిన వ్యర్థజలాలను మెల్లగా పసిఫిక్‌సముద్రంలోకి విడుదలచేయడం మొదలు పెట్టింది. ఈకేంద్రంలో 540ఒలింపిక్ స్విమ్మింగ్ ఫూల్స్‌కు సమానమైన జలాలుఉన్నాయి. 2011 ప్రమాదం తర్వాత దైచీ అణుకేంద్రం నుంచి వీటిని సేకరించారు.



# గాజాలో ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు: 28 మంది మృతి!

**జెరూసలెం, మార్చి 15:** గాజాపై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో తీవ్రగడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. కనీస వసతులు లేక అనేకమంది అల్లాడుతున్నట్లు ఐరాస చెబుతోంది. వారంతా సాయం కోసం వేచి చూస్తున్నారని తెలిపింది.ఈ క్రమంలో ఆహారం కోసం ఎదురు చూస్తున్న ఓ సమూహంపైకాల్పులు జరిగినట్లు సీఎన్ఎన్ పేర్కొంది. ఈ ఘటనలో కనీసం 28 మంది మరణించారని తెలుస్తోంది. మరో 155మంది తీవ్రంగా గాయపడ్డట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా లోని అల్‌ఫిషా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యుడు మొహమ్మద్ ఘ్రాబ్ వెల్ల డించారు. ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. సరైన వసతులు, ఉంటారని ప్రత్యక్ష సాక్షుల అనుమానం వ్యక్తం చేసినట్లు సీఎన్ఎన్ తెలిపింది. గాజా ఉత్తరభాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని సివిల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి తెలిపారు. అలాంటి వారి ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసు కుంటోందని ఆరోపించారు. ఫిబ్రవరి 29న సైతం గాజాలో ఇదే తరహాలోని దాడి జరిగిన విషయం తెలిసిందే. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరపడం తోపాటు కాల్పులకు దిగడంతో 104మంది మరణించారు. 760 మంది గాయ పడ్డారు. తొలుత వైమానిక దాడి జరిపిన ఇజ్రా యెల్ సైన్యం ఆ తరువాత ట్రక్కుల వద్ద ఆహారపదార్థాల కోసం ఎగబడిన వారిపై కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.మరోవైపు దాదాపు200టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీనౌక బయలు దేరినట్లు ఎన్‌జీఓ వరల్డ్ కిచెన్‌సెంటర్ తెలిపింది. దాదాపు 60గంటల్లో అది గాజాకు చేరుకుంటుందని పేర్కొంది. స్వయంగా తమసిబ్బందే వాటిని పంచి పెడతారని చెప్పింది.2023 అక్టోబర్ 7దాడికి ప్రతికారంగా ఇజ్రాయెల్ చేపట్టిన పోరువల్ల గాజాలో వేలాది భవనాలు ధ్వంసమైనట్లు ఐరాస తెలిపింది. వాటి శిథిలాలను తొలగించేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. మరో వైపు ఆయుధ ప్రయోగాలవల్ల శిథిలమైన భవనాల నుంచి ప్రమాదం పొంచి వుంటుందని ప్రజలను అప్రమత్తం చేసింది.

# ఆర్థిక సలహాదారుడికి పాలస్తీనా ప్రధాని పదవి!

**రామల్లా(వెస్ట్‌బ్యాంక్), మార్చి 15:** పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తనకు సుదీర్ఘకాలంగా ఆర్థిక సలహాదారుగా చేసిన సన్నిహితుడిని తదుపరి ప్రధానిగా నియమించారు. అమెరికా ఇప్పటికే పాలస్తీనాలో సంస్కరణలు రావాలన్న ఒత్తిళ్లను అనుసరించి ఆర్థికరంగంలో అపారమైన అనుభవం ఉన్న మహమ్మద్ ముస్తఫాను నియమించింది. అమెరికాలో ఉన్నత చదువులు చదువుకున్న ఆర్థికవేత్త, రాజకీయ స్వతంత్ర నేత ఇపుడు ఇజ్రాయిల్ ఆక్రమించిన వెస్ట్‌బ్యాంక్ గాజాపాలనా వ్యవహారాలు చూస్తారు. రాష్ట్ర హోదా ఏర్పడేముందు పాలస్తీనా అధ్యక్షుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో సభ్యుడిగా ఉన్న ముస్తఫాకు ఉన్న అపారం అనుభవం కారణంగానే ఆయన్ను నియమించారని తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై దాడి అనంతరం ప్రధానిగా ఉన్న మహ్మద్ గత ఫిబ్రవరిలో తన పదవికి రాజీనామా చేసారు. మరోవైపు యుద్ధానంతరం గాజాలో ఎలాంటి పరిస్థితులు ఎంటాయోనని అమెరికా ఎప్పటి నుంచో అంచనా వేస్తోంది. అమెరికా ఒత్తిళ్లతోనే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని అంచనా. అయితే కొత్తప్రధాని అధికారాలు ఇజ్రా



యిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో చాలాపరిమితంగానే ఉంటాయి. ధ్వంసం అయిన గాజాస్ట్రిప్ పునర్నిర్మాణం, పలు వ్యవస్థల్లో సంస్కరణల బాధ్యతలను ప్రధానికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. 2014లో గాజాపై ఇజ్రాయిల్ దాడి తర్వాత పునిర్నర్మాణ పనుల్లో ముస్తఫా భాగం అయ్యారు. 2007 నుంచి గాజాస్ట్రిప్ హమాస్ నియంత్రణలోకి వెళ్లింది. వెస్ట్‌బ్యాంక్ పాలస్తీనా అథారిటీ అధికారంలో ఉంది. ఇక గత అక్టోబరు ఏడున ఇజ్రాయిల్‌పై హమాస్‌జరిపిన మారణకాండలో 1200 మంది చనిపోయారు. సుమారు 250 మందిని మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీనితో గాజాపైఇజ్రాయిల్ భీకరంగా విరుచుకుపడుతోంది. ఇప్పటివరకూ ఆదేశ బలగాలు జరిపిన దాడుల్లో 31వేలమందికిపైగా పాలస్తీనా ప్రజలు మృతి చెందారు.

# ప్రధాని మోడీ కోయబంత్తూరు ర్యాలీకి అనుమతి

**చెన్నై, మార్చి 15:** కోయంబత్తూరులో ప్రధాని మోడీ ఎన్నికల రాలీకి అనుమతించని తమిళనాడు పోలీసులకు మద్రాసు హైకోర్టు ర్యాలీకి అనుమతించాలని ఆదేశించింది. ప్రధానిమోడీ సాయంత్రం నాలుగు గంటలకు కోయంబత్తూరులో సోమవారం ర్యాలీ నిర్వహించాల్సి ఉంది. శాంతిభద్రతల సమస్యలు వస్తాయని పోలీసులు శుక్రవారం ఉదయం ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. అంతేకాకుండా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని అందువల్ల అనుమతించడం సాధ్యంకాదని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలకు కూడా అనుమతి ఇవ్వలేదని, ఎవరినీ టార్గెట్ చేసుకుని ఇలా అనుమతులు నిరాకరించడంలేదని ఎవ్వరికీ అనుమతించలేదని స్పష్టం చేసింది. అయితే ప్రధాని మోడీ నిర్వహించే ర్యాలీలకు రాష్ట్ర పోలీసులపాత్ర తక్కువే ఉంటుందని,ప్రధానికి స్పెషల్ ప్రొటెక్షన్‌గ్రూప్



భద్రత పర్యవేక్షణలో ఉంటారని కోర్టు ప్రశ్నించింది. అయితే ఎస్పీజీతోపాటే రాష్ట్ర పోలీసులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని స్పష్టం చేసినప్పటికీ ర్యాలీకి అనుమతించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలదృష్ట్యా ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టిపెట్టారు. ఒక్క బిజెపి పార్టీకే 370 సీట్లు రావాలని అదే ఎన్డీయే కూటమికి 400 సీట్లకుపైగా సాధించాలన్న లక్ష్యంతో ఉన్న ప్రధాని మోడీ, బిజెపిలు రెండూ కూడా దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెంచాయి.

# రష్యా అధ్యక్ష ఎన్నికల కోసం కేరళలో పోలింగ్!

**తిరువనంతపురం, మార్చి 15:** రష్యా అధ్యక్ష ఎన్ని కల్లో భాగంగా కేరళలోనూ పోలింగ్ కొనసాగు తోంది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రరాంభమైంది.మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే ఎన్నికల కోసం మనదేశంలో కేరళలోపోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరు లు ఇక్కడి నుంచి అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు హక్కు వేసేందకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు.తిరువంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. 'రష్యా అధ్యక్ష ఎన్నిక లకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం.

# ఆందోళనకు గురిచేస్తోన్న భారత పౌరసత్వ సవరణ చట్టం

## నిశితంగా పరిశీలిస్తున్నాం: అమెరికా కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు కోసం భారత్ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌పై అగ్రరాజ్యం కీలక వ్యాఖ్య లు చేసింది. ఈ అంశం తమను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొంది. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం అన్నారు. 'మార్చి 11న వచ్చిన సిఎఎ నోటిఫికేషన్‌పై మే ఆందోళన చెందు తున్నాం. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా గమనిస్తున్నాం. మత స్వేచ్ఛ, చట్ట ప్రకారం అన్ని వర్గాల వారిని సమానంగా చూడ డం ప్రజాస్వామ్య మూలసూత్రం' అని విలేకరులుఅడిగిన ఓప్రశ్నకు మిల్లర్ సమాధాన మిచ్చారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ-2019ను తీసుకొచ్చిన విషయం తెలి సిందే.

దీనికి 2019లోనే పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాయి. కానీ, విపక్షాల ఆందోళనలు, దేశ్యాప్తంగా నిరసనల కారణంతో దీన్ని వెంటనే అమల్లోకి తీసుకురాలేదు. తాజాగా సార్వత్రిక ఎన్నికలకు ముందు దీని అమలు విధి విధానాలను ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల ముస్లింల పౌరసత్వం పోదని కేంద్రం స్పష్టం చేసింది.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

**NOTICE INVITING TENDER (NIT) - REQUEST FOR PROPOSAL (RFP)**

GVMC desires to invite RFP for "Proposal for Selection of Agency to setup a Project Management Unit (PMU) for AMRUT 2.0 and other projects of water supply and waste water sectors of GVMC". The details can be downloaded from website of **www.tender.apeprocurement.gov.in.**

1. Tender Notice No:49/2023-24/CE(GVMC)/SE(P-II,WSM)/EE(PD-I&IV)/Dt:15-03-2024
2. Download starting date: 16/03/2024@5:00 PM
3. Download ending date: 12/04/2024 @ 3:00 PM
4. Last date of submission of bids:12/04/2024@ 4:00 PM

For more details contact: E-mail:eepd3gvmc2014@gmail.com, Mobile No. 9848308824.

Sd/- Commissioner, GVMC



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

## ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి తుమ్మల

**కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల కాలనీ వద్ద జరిగిన సిసిరోడ్డు సైడ్‌కాలువల శంకుస్థాపన సందర్భంగా నగర పాలక సంస్థ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. నగర పాలక సంస్థకు చెందిన లిక్విడ్‌వేస్ట్‌పై పనిచేసేవారికి మాన్యువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేటట్లుగా నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్సియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణసౌకర్యం అందించారు. ఈ యూనిట్ విలువ రూ.19.34లక్షలు కాగా సబ్సిడి మొత్తం రూ.8.50లక్షలు సబ్సిడీపోగా మిగతా మొత్తం వాయిదాల్లో చెల్లించాల్సి ఉం టుంది. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ సురభి, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ఆర్‌జెసి సెట్ దరఖాస్తు గడువు 31

### ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2024కి సంబంధించిన దరఖాస్తు గడు వును పెంచారు. దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్టు టీఎస్ఆర్‌జేసీ సెట్- 2024 కన్వీనర్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 35 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ సెట్ ను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ తెలిపారు. తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్టు తెలిపారు. 35 కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి ఇంగ్లీష్ మీడియం కోర్సు ల్లో ప్రేశాలను తీసుకోనున్నారు. 2023-24లో 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే వారు అర్హులని కన్వీనర్ పేర్కొన్నారు.

## ధాన్యం టెండర్లలోరూ. 1,110.51 కోట్ల లాభం

### ప్రభుత్వం చొరవతో భారీగా రాబడి

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సేకరించిన ధాన్యం విక్రయించగా పౌరసరఫరాల కార్పొరేషన్‌కు రూ. 1110.51కోట్లు లాభం వచ్చింది. అకాలవర్షం కారణంగా తడిచిన ధాన్యంను తెలంగాణ ప్రభుత్వం సేకరణ చేయగా పౌరసరఫరాల కార్పొరేషన్ దానిని గత సంవత్సరం విక్రయించేందుకు టెండర్లను ఆహ్వానించింది. గత ప్రభుత్వం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల నష్టం కలిగేలా ప్రైవేట్ వ్యాపారులకు లాభంచేసేలా ప్రయత్నించింది. మెట్రిక్ టన్నుకు మూడు వేలకు పైగా తక్కువ టెంరడ్‌కు కట్టబెట్టారు. కొనుగోలుదారు టెండర్‌లో కోట్ చేసిన టన్నుకు వరిధాన్యం ధర రూ.1,7015.19 చెల్లించడానికి సకాలంలో ముందుకు రాలేదు. దీనితో ఎన్నికల తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పాలకులు మళ్ళీ టెండర్ ప్రక్రియ జరుపగా టన్నుకు రూ. 20,225.67 కోట్లు చెల్లించడానికి కొత్తగా కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. 34.59లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కోసం పౌరసరఫరాలశాఖ రూ.5,885.55 కోట్లు వెచ్చించినది. కనీస మద్దతు ధర మెట్రిక్ టన్నుకు 20,660 రూపాయలు రైతులకు పౌరసరఫరాలశాఖ చెల్చించినది. పాత టెండర్ తోపోలిస్తే 3,210.48 రూపాయలు అదనంగా వచ్చింది. తాజా టెండర్ ప్రకారం రూ.6,996.06 కోట్లు వ్యయంచేసి ధాన్యం కొనుగోలు చేయడానికి పార్టీ ముందుకు వచ్చింది. గత పాలకులు చేసుకున్న టెండర్ ప్రకారం విక్రయిస్తే 1,239.99 కోట్లు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నష్టపోయేదన్నారు.

## రికార్డుస్థాయిలో బొగ్గు అమ్మకాలు

### రూ.37వేల కోట్లకు చేరుకోనున్న సింగరేణి టర్నోవర్

### సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంనాయక్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఈ నెలతో ముగియనున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా రూ.37వేల కోట్లకు పైగా అమ్మకాలను సాధించబోతుంది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 33వేల కోట్ల రూపాయల టర్నోవర్ కన్నా ఇది 12శాతం అధికమని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం వివరించారు. ఇందులో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.32,500 కోట్లు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.4500 కోట్ల టర్నోవర్‌ను సాధించనున్నట్లు వెల్లడించారు. దేశంలో నవరత్న కంపెనీల కన్నా మిన్నగా సింగరేణి అద్భుత పని తీరును కనబరిచిందని అన్నారు. గత ఏడాది సాధించిన 33వేల కోట్ల టర్నోవర్‌ను గత ఫిబ్రవరి నాటికే సాధించడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణ జరపాలని నిర్ణయించామని, ఈ దిశగా అన్ని ఏరియాలు రోజూ వారీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇకపై రోజుకు 2లక్షల 45వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడం ద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోబోతున్నామని అన్నారు. వార్షిక లక్ష్యం సాధించినట్లయితే గత ఏడాది కన్న ఇంకా ఎక్కువ లాభాలు సాధించే అవకాశం ఉందని వివరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరం తర్వాత తొలిసారిగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశించుకున్న వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సింగరేణి చేరుకోబోతుందని ఆయన వెల్లడించారు.

## ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలి

### నేటి నుంచి ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ మహాసభలు

### హాజరుకానున్న డిప్యూటీ సిఎం భట్టి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** నేటి నుంచి ఖమ్మంలో ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని వాటిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభి స్తారని ఆ సంఘం రాష్ట్ర,అధ్యక్షులు ఎస్.బాబు చెప్పా రు. ఈ మహాసభలను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్ర మార్క, కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆ సంఘం రాష్ట్ర, అధ్యక్షుడు ఎస్.బాబు చెప్పారు. శుక్రవారం సిపిఐ ఖమ్మంజిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయిస్ యూనియన్ నేత బాబు

కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విదుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆర్టీసి కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించిన బాబు, 21శాతం ఫిట్మెంట్ ప్రకటించడం వలన ఆర్టీసి కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 21శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని హెచ్ఆర్ఎ తగ్గితే మళ్లీ తగ్గుతాయన్నారు.

**నేటి నుంచి రాష్ట్ర మహాసభలు**

ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదిలలో ఖమ్మంలోని ఖమ్మంలోని టిఎన్‌జిఒస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

# ప్రణీత్‌రావుపై విచారణకు కమిటీ

**ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు**

**కస్టడీ పిటిషన్ సోమవారానికి వాయిదా**

**ఎస్ఐబి మాజీ బాస్‌సహా మరికొందరికి తాఖీదులు?**

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో కాల్‌డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై పూర్తిస్థాయిలో విచారణకు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని నియమించారు. జుబ్లీహిల్స్ ఎసిపి వరాహగిరి వెంకటగిరి నేతృత్వంలోని ఈ బృందంలో పంజాగుట్ట, మధురానగర్, ఫిలింనగర్, జుబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్లు సభ్యులుగా వుంటారు. మరోవైపు ఈ విధ్వంసం కేసులో నేరగాడుగా వున్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు కస్టడీ పిటి షన్‌పై నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఎస్ఐబి నాటి బాస్ పాటు అప్ప ట్లో ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన ఓ అధికారి మరో ఇద్దరు అధికారులకు నోటీసులు ఇచ్చేందుకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నిర్ణయించినట్లు తెలిసింది.

నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబి మావోయిస్టు కార్యకలాపాలపై పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేయగా దీనిని కొంత కాలంగా అక్కడి అధికారులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ముఖ్యంగా ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం మావోయిస్టులు, హక్కుల సంఘాల నేతల ఫోన్‌కు బదులు ప్రతిపక్ష నేతలు, వారికి సన్నిహితంగా వున్న వారు, సెలబ్రిటీలు, ప్రభుత్వంపై గుర్రుగా వుండే పోలీసు అధికారుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ ఆరోప ణలను అప్పట్లో పోలీసులు ఖండించారు.

ఈ నేపథ్యంలో గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా ఫలితాలు వెలువడిన రోజున ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో విధ్వంసం జరిగినట్లు ఇటీవల అక్కడ విధుల్లో చేరిన కొత్త అధికారి గుర్తించారు. దీంతో ఈ విషయం బహిర్గతం అయ్యింది. దీనిపై సర్కారు తీవ్రంగా స్పందించి ఈ విభాగంలో అప్పట్లో డిఎస్‌పిగా వున్న దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్‌ను సస్పెండ్ చేసి, మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించింది. దీని తరువాత గత ఆదివారం నాడు ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా బుధవారం ఉదయం ప్రణీత్‌రావును అరెస్టు చేసి అదేరోజు రాత్రి న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఇక ప్రణీత్‌రావు రిమాండు రిపోర్టులో ఈ కేసును విచారించిన పోలీసులు సంచలన విషయాలను వెల్లడించారు.

ఇక ఇదే కేసులో ప్రణీత్‌రావును పోలీసులు రెండు రోజుల పాటు అదుపులో తీసుకుని విచారించగా ఈ నేరా నికి తాను ఒక్కడే కారణం కానని, నాటి ఎస్ఐబి బాస్‌తో సహా ఇంకొందరు కూడా కారణమని చెప్పాడని తెలిసింది. మొత్తం 17 కంప్యూటర్లలోని సమాచారాన్ని ప్రణీ త్‌రావు ధ్వంసం చేసినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రణీత్‌రావు ఆన్‌లైన్‌లో కనెక్షన్లు తీసుకున్నట్లు తేలింది. పాత హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశాక కొత్తవాటిని అక్కడ వుంచినట్లు తేలింది. మరోవైపు ప్రణీత్‌రావు తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసి తనను తన కు టుంబాన్ని మానసిక క్షోభకు గురిచేశాడని ఓ వ్యాపారి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై పోలీసులు విచారణ చేబట్టారు.

**ప్రణీత్‌రావు సమక్షంలోనే విచారణ**

ఇదిలావుండగా ఈ కేసులో ఎస్ఐబి నాటి బాస్‌గా వున్న మాజీ ఐపిఎస్ అధికారి సహా మరో ఎస్‌పి ఇంకొందరు అధికారులకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఒకటి రెండు రోజుల్లో వీరికి నోటీసులు అందే వీలుంది. దీని తరువాత వీరిని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లోనే విచా రించే వీలుంది. ఈలోపు ప్రణీత్‌రావు కస్టడీ పిటిషన్‌పై కోర్టు తీర్పును ఇచ్చి కస్టడీకి ఇస్తే అతని సమక్షం లోనే వీరిని కూడా ఎదురెదురుగా వుంచి విచారించాలని పంజాగుట్ట పోలీసులు భావిస్తున్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబన రాహుల్ ప్రాధాన్యత అంశం

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంబన రాహుల్‌కు అత్యంత ప్రాధాన్యత అంశం అని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 50శాతం రిజర్వేషన్ సౌకర్యం మహిళలకు కల్పిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ భారత్ న్యాయజోడో యాత్రలో భాగంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించడంతోపాటు నారీ న్యాయ కింద మహిళకు లక్ష రూపాయలు ఇస్తామని రాహుల్ ప్రకటించారని ఆమె వివరించింది. రాహుల్ మహిళా పక్షపాతి అని ఆమె తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికూడా మహిళలు అంటే ఎనలేని గౌరవం వుందని చెప్పారు. తెలంగాణలో 200యూనిట్ల కరెంటు ఫ్రీ, 500వందల రూపాయలకు వంటగ్యాస్ సిలెండర్ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడం తో మహిళలను ఆర్థికంగా ఎదగడానికి రేవంత్ కృషిచేస్తున్నారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్‌కు మహిళా అభ్యుదయంపై చిత్తశుద్దిలేదు,. బిజెపి రాజకీయంగా 33శాతం రిజర్వేషన్ అమలు చేయదు అని ఆమె అన్నారు, బిజెపి మహిళలను చిన్నచూపుచూస్తున్నదని ఆమె అన్నారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కూడా కరువైంది అని సునిత అభిప్రాయపడ్డారు. మోడీప్రభుత్వం ఉన్నవారికి పెద్దపీట వేసి లేనివారిని అనగదొక్కుతుందని ఆమె ఆవేదన చెందారు. రాహుల్ ప్రతి పంచాయతీ నుంచి మహిళకు రక్షణ కల్పించేందుకు మైత్రీ కమిటిలు వేయబోతున్నారని ఆమె తెలిపారు. ప్రతిజిల్లాకు ఒక హాస్టల్ కూడా నిర్మిస్తామని ఆమె తెలిపారు

## నేవీ మాజీ చీఫ్ లక్ష్మీనారాయణ్ రాందాస్ మృతి

### సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** భారత నౌకాదళం మాజీ ఛీఫ్ అడ్మిరల్ (రిటైర్డ్) అధికారి ఎక్ష్మీనారాయణ్ రాందాస్ (90) కన్నుమూశారు. వయస్సు రిత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శుక్రవారం హైదరాబాద్‌లోని మిలిటరీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. 16ఏళ్ల వయస్సులోనే 1949లో సంయుకనత సైనిక దళాల్లో చేరిన అడ్మిరల్ లక్ష్మీనారాయణ్ రాందాస్ తర్వాత నౌకా దళంలో చేరి అంచెలంచెలుగా దళాధిపతిగా ఎదిగారని.. 1971 ఇండియా -పాకిస్తాన్ యుద్దసమయంలో తూర్పు నౌకాదళంలో ఏర్పాటు చేసిన ఐఎన్ఎస్ బియాస్‌కు నాయత్వం వహించారన్నారు. పాకిస్థాన్‌కు చెందిన 93వేలమంది సైనికులు తప్పించుకకుని పోకుండా చేసి వారు లొంగిపోయేలా చేసిన తీరును ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈసందర్భంగా అడ్మిరల్ రాందాస్ కుటుంబసభ్యులకు సిఎం సానుభూతి తెలిపారు.

## నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేస్తా

### బిఆర్ఎస్-బిఎస్పీ మధ్య పొత్తు ఖరారు

### మా పార్టీకి రెండు సీట్లు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్-బీఎస్పీ మధ్య పొత్తు ఖరారైనట్టు బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ సానాల్లో బీఎస్పీకి రెండు స్థానాలను కేటాయించినట్టు తెలిపారు.

నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నట్టు ప్రవీణ్ కుమార్ స్వయంగా ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతి వేడుకల్లో ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్పీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌లు చర్చలు జరిపారని తెలిపారు. నాగర్ కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ చేయబోతున్నట్టు ప్రకటించారు. తాను నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేస్తానని.. హైదరాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేయబోయే అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ- బీఆర్ఎస్ కలిసి సమిష్టిగా గెలుపు దిశగా పనిచేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతితో చర్చించిన అనంతరమే కీలక ప్రకటన చేసినట్టు తెలిపారు.



న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లోకేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్‌జైన్ నుంచి అవార్డు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

## నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం

### 5 పురస్కారాలు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానం శుక్రవారం న్యూఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఫర్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతీ యేటా అందించే ప్రతిష్టాత్మకైన ఐదు ఎక్స్‌లెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెల్చుకున్న విషయం తెలిసిందే. 2022 23కి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి ఏఎస్ఆర్‌టీయూ అధ్యక్షుడు, కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై అవార్డులను టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సజ్జన్నర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఐదు జాతీయ స్థాయి అవార్డులు దక్కడం సంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ పురస్కారాలతో టీఎస్ఆర్టీసీ ఖ్యాతి మరింతగా ఇనుమడించిందని పేర్కొన్నారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు వరించాయని పేర్కొన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన 43 వేల టీఎస్ఆర్టీసీ కుటుంబ సభ్యులకు ఈ పురస్కారాలను అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చిన్నారెడ్డి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 15:** రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఇచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో జేఏసీ చైర్మన్,రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరామ్,ఐఏఎస్ అధికారి దివ్యను సభ్యులుగా నియమించారు. ఈనెల 10వ తేదీన రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంసీహెచ్ఆర్డీలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు వినతులన్నింటినీ పరిశీలించి,ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీటిని పరిశీలించి సాధ్యాసాధ్యాలు,పరిష్కార మార్గాలను సూచించే బాధ్యతను త్రిసభ్య కమిటీకి అప్పగించారు. ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని పరిష్కరించే దిశగా సలహాలు సూచనలతో నివేదికను అందజేయాలని కమిటీకి సూచించారు.

## రేపు హైదరాబాద్‌లో ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ కార్యవర్గం

### సిపిఎస్‌కి వ్యతిరేకంగా తీర్మానం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న సెకండరీ టీచర్స్ సమస్యలపై చర్చించడం కోసం ఈ నెల 17న హైదరాబాద్‌లో ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ కార్యవర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్టు ఆలిండియా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఇంద్రశేఖర్ మిశ్రా, జాతీయ జనరల్ సెక్రటరీ జి సదానందం శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిషా, జమ్ము కాశ్మీర్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నట్టు తెలిపారు. సమావేశంలో ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుతోపాటు, ఇన్‌కమ్ టాక్స్ తదితర అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు జనరల్ సెక్రటరీ సదానందంగౌడ్ తెలిపారు.

## ప్రజల్లో భరోసా నింపిన రేవంత్ పాలన

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు తీవ్ర అణిచివేతతో అభద్రతో గత పదేళ్ళలో దినదినగండగా జీవించారని గత వందరోజులుగా ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలలో భరోసా నింపారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చడనికి సిఎం, డిప్యూటీ సిఎంలు రెండుకళ్ళలా ప్రభుత్వంకు వ్యహరించి పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ముప్పైకోట్లకు పైగా మహిళలు ఇప్పటి వరకు ఉచిత ప్రయాణం ఉపయోగించుకున్నారని ఐదు వందలకు వంటగ్యాస్ 200యూనిట్ల ఉచిత కరెంటు అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు త్వరలోనే ఉపాధి కల్పిస్దారని ఆయన తెలిపారు. మెగా డిఎస్‌సి పోస్టులు ఇచ్చామని తెలిపారు. ప్రతిపక్షాలు ఓర్వలేక అనేక విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంను అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సోనియాగాంధీ ఎప్పుడు ప్రభుత్వానికి దిశను నిర్దేశిస్తున్నారని ఆయన తెలిపారు. మహిళకు కెబినెట్‌లో స్థానం కల్పించామని గతంలో బిఆర్ఎస్ ఇవ్వలేదని గుర్తుచేశారు.

# 'ప్రజావాణి'కి అన్నిరకాల సమస్యలపై దరఖాస్తులు

### బతికుండగానే ఆస్తి కోసం డెత్ సర్టిఫికెట్ తెచ్చిన చిన్నమ్మ: ఓ మహిళ ఫిర్యాదు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రం నలుమూలల నుంచి మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌కు సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు తరలివస్తున్నారు. వివిధ రకాలైన సమస్యలపై దరఖాస్తులు అందజేస్తున్నారు. శుక్రవారం ప్రజావాణికి 1,428 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ సమస్యలపై 350, రేషన్‌కార్డుల కోసం 114, ఇందిరమ్మ ఇళ్ల కోసం 397 దరఖాస్తులతో పాటు ధరణి,పెన్షన్లు తదితరాలపై దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదుచేసి వీలైనంత వేగంగా పరిష్కరిస్తామని చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.

కొమ్రురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ కాగజ్‌నగర్ బట్టుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆరెపల్లి చంటి తన సోదరుడి కుమార్తె ఆరెపల్లి పద్మను దత్తత తీసుకున్నాడు. కాగా, భార్య చనిపోవడంతో చంటి రెండో వివాహం చేసుకున్నాడు. కొద్దిరోజులకే అతను కూడా చనిపోవడంతో ఆస్తిపై కన్నేసిన రెండో భార్య.. తాను బతికి ఉన్నా చనిపోయినట్లు తన చిన్నమ్మ డెత్ సర్టిఫికెట్ తీసుకుందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరెపల్లి పద్మ వాపోయింది. న్యాయం కోసం ఆమె ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదుచేసి పద్మ డెత్ సర్టిఫికెట్‌తోపాటు అన్ని ఆధారాలను వారికి అందజేసారు. కేవలం ఆస్తి కోసమే తన చిన్నమ్మ ఇంత దారుణానికి ఒడిగట్టిందన్నారు. డిఎస్సీ-2012 ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక అయినా సవరణల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా రిజర్వేషన్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. తన ఆరెకరాల భూమిని కౌలు సాగుచేసే వారే కబ్జా చేసారని భూపాలపల్లి మండలం ఆదంనగర్ వృద్ధురాలు లక్ష్మి (80) ప్రజావాణిలో దరఖాస్తు చేసారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదృష్టికి తీసుకెళ్లేవరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ భీష్మించడంతో పోలీసులు ఆమెకు నచ్చచెప్పి పంపివేసారు.



ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

# అత్యద్భుతంగా




## సంవత్సరాలలో యు.పి. పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతోంది

**ఉమ్మడి మిషన్‌తో ఏకీకృతం చేయబడి, 'డబుల్-ఇంజిన్' గ్రోత్ మోడల్‌కి నాయకత్వం వహిస్తూ, యు.పి. యొక్క కొత్త ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ పాలసీ 2022 పెట్టుబడులు మరియు ఆదాయానికి కొత్త తలుపులు తెరుస్తోంది.**

యు.పి. పరిశ్రమలకు అసాధారణమైన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వాతావారణాన్ని అందించగలిగింది మరియు దేశంలో 'సాధించే' రాష్ట్రంగా ర్యాంక్ పొందింది. ఉత్తరప్రదేశ్ యొక్క కొత్త పారిశ్రామిక విధానం, విధానాలను సరళీకృతం చేయడం. సమయానుకూలంగా మరియు పారదర్శకంగా పని చేయడాన్ని ప్రోత్సహించడానికి డిజిటల్ సిస్టమ్‌లను ప్రభావితం చేయడం మరియు ఉత్తమమైన మరియు అత్యంత ప్రతిస్పందించే సులభతర సేవలతో బెంచ్ మార్క్ చేయబడిన సమయానుకూల అనుమతుల ద్వారా రాష్ట్రంలో అనుకూలమైన వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తర ప్రదేశ్ నివేష్ మిత్రా యొక్క సింగిల్ విండో పోర్టల్ (SWP) ప్రస్తుతం రాష్ట్రాలు/UTల SWPలలో అతిపెద్ద సింగిల్ విండో పోర్టల్‌లలో ఒకటి (37 విభాగాలకు చెందిన 454 కంటే ఎక్కువ సేవలను అందిస్తోంది)

2018లో, యోగి ఆదిత్యనాథ్ చర్యతో నడిచే ప్రభుత్వం పెట్టబడిదారుల సదస్సు ద్వారా రూ.4.28 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన పెట్టుబడి ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపగా, 2023లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ రూ.40 లక్షల కోట్లకు పైగా ప్రతిపాదిత పెట్టుబడిని చూసింది. అందులో రూ.10 లక్షల కోట్లు ఫిబ్రవరి 2024లో జరిగిన గ్రౌండ్ బ్రేకింగ్ వేడుకలో చేసినట్లుగా ఇది ఇప్పటికే మైదానంలోకి వచ్చింది. గత ఏడేళ్లలో, సుపరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు విధాన సంస్కరణల ఫలితంగా రాష్ట్ర చిత్రం మారిపోయింది. వ్యాపారాలు మరియు పెట్టుబడులకు యు.పి. అగ్ర గమ్యస్థానంగా మారింది. రాష్ట్రంలోని ఫార్చ్యూన్ గ్లోబల్ 500 మరియు ఫార్చ్యూన్ ఇండియా 500 కంపెనీల నుండి ఎఫ్‌డిఐలతో పాటు పెట్టుబడులను ఆకర్షించడానికి రూ.250 కోట్ల తాజా బడ్జెట్ కేటాయింపు చేయబడింది.

## సంవత్సరాలలో శక్తి వంతమైన ఉత్తరప్రదేశ్ 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం



# అవినాష్‌రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్ విచారణకు హైకోర్టు అనుమతి

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** మాజీమంత్రి వై.ఎస్ వివేకా నందరెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎనిమిదవ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్‌రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని అప్రూవర్‌గా వున్న దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హై కోర్టు శుక్రవారం నాడు విచా రణకు అనుమతించింది. ఇదే విషయమై హైకోర్టు అవినాష్ రెడ్డికి వ్యక్తి గతంగా నోటీసు ఇచ్చింది.

ఇదే కేసులో ఇప్పటికే వకాల్త వేసిన వివేకా తనయ డాక్టర్ సునీత రెడ్డి పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. దీనిపై ఆమె తరపు న్యాయవాది జడల శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. అనంతరం ఈ కేసు విచారణను ఈ నెల 28వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

# తెలంగాణలో పట్టుసాధిస్తామని పగటి కలకంటున్న బిజెపి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికలలో అత్యధిక ఎంపి సీట్లు గెలుచుకొని తెలంగాణలో పట్టుసాధిస్తామని బిజెపి పగటి కల కంటున్నదని గత ఎన్నికలలో గెలిచిన నాలుగు ఎంపి సీట్లు కూడా ఈసారి గెలుచుకోదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి జోస్యం చెప్పారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లడుతూ బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికలలో ఒక్క సీటు గెలవదని మొత్తం కాంగ్రెస్ ఖాతాలో పడుతాయని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. దేశంలో తెలంగాణ మోడల్ పాలన కావాలని గత 100రోజుల రేవంత్ పాలన చూసి ప్రజలు ఆనందంతో కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళు, 10లక్షల ఉచిత ఆరోగ్యభీమా, బస్సులో ఉచితంగా మహిళలకు ప్రయాణం, 200యూనిట్లు కరెంటు వినియోగం ఉచితంగా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు బిజెపిగోబెల్ ప్రచారం చేస్తున్నదని ఆయన అన్నారు. గత పదేళ్ళుగా బిఆర్ఎస్ ఏమీ సాధించలేదని ఎన్‌హెచ్ 44 పై రెండు ఎలివేటెడ్ కారిడార్లు అనుమతి సాధించామని తెలిపారు సెకండ్‌ఫేజ్ మెట్రో ఏర్పాటుకు ప్రభుత్వం మార్గం సుగం చేసిందని ఆయన తెలిపారు. కాళేశ్వరం నాసిరకంగా కట్టి అవినీతికి పాల్పడినారని తెలంగాణ ప్రజలపై లక్షా40వేల కోట్ల అప్పుభారం వేశారని ఆవేదన చెందారు. ఇండియా కూటమి గెలుస్తుదని రాహుల్ ప్రధానమంత్రి అవుతాడని ఆమన జోస్యం చెప్పారు. జితెందర్‌రెడ్డికి బిజెపి టికెట్ ఇవ్వకపోవడంతో అసంతృప్తితో ఉన్నాడు ఆయన కాంగ్రెస్ చేరుతాని అన్నారు అందుకే కలిశారుఅని అన్నారు. నాగర్‌కర్నూల్‌లో నాదే మొదటి అప్లికేషన్ అందుకే నాకు మాత్రమే టికెట్ ఇస్తారని ఆయన చెప్పుకున్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టిన 100 రోజుల పాలన

## మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ప్రజా పాలన లక్ష్యంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా సాహసోపేత నిర్ణయాలతో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అస్తవ్యస్తమైన పాలనను గాడిలో పెట్టడం, ఇచ్చిన హామీలను నెరవేర్చడం, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

కనీసం ఆరు నెలలైనా గడవక ముందే పాలనపై ఓ అంచనాకు రావడం కష్టమనీ అలాంటిది అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెవరేరుస్తూ ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుని ఇది ప్రజా ప్రభుత్వమని నిరూపించామని వెల్లడించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు పథకాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని వెల్లడించారు. వీటితో పాటు రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం, మహిళలకు వడ్డీ లేని రుణాు, పంటల బీమా, రైతు నేస్తం వంటి పథకాల అమలుతో పాటు 29 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ డీఎస్సీ, గ్రూప్ 1 నోటిఫికేషన్లు ఇచ్చామని వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందనీ, కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని అధ్వాన్న పరిస్థితిలోకి నెట్టారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఖర్చుల నియంత్రణ చేసి ఆర్థిక ప్రగతికి బాటలు వేశామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ 100 రోజుల పాలనపై బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారనీ, వారు ఎంత గీ పెట్టినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదనీ, పార్లమెంటు ఎన్నికల తరువాత బీఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు అన్నారు.

# 18 నుంచి ప్రారంభం కానున్న ఎస్ఎస్‌సి పరీక్షలు

## 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్

## 2,676 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు నిమి షం నిబంధన అమలు చేయడం లేదు. 5 నిమిషాలపాటు గ్రేస్ పిరియడ్‌ను అనుమతిస్తున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 5,08,385 మంది ఫీజు చెల్లించినట్టు తెలిపారు. వారిలో 2,57,952 మంది బాలురు ఉండగా.. 2,50,433 మంది బాలికలు ఉన్నారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నాం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సు పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నాం 12.50 గంటల వరకు నిర్వహించనున్నారు. అలాగే సైన్స్ పరీక్షను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. ఉద యం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు ఫిజికల్‌సైన్స్ పరీక్షను ఒక రోజు.. మరో రోజు బయలాజికల్ సైన్స్ పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్టు తెలిపారు. విద్యార్థులకి సంబంధించిన మీడియం, సబ్జెక్టు కోడ్స్‌లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. పరీక్షలను పర్యవేక్షించడానికి పాఠశాల విద్య కమిషనరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి 040-23230 942 ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# పేదలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచాలి

## ఇసుక, మద్యం అక్రమాలకు చెక్ పెట్టాలి

## కేబినెట్ సబ్ కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం విక్రమార్క



శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** పేదలపై భారం పడకుండా ప్రత్యమ్నాయ మార్గాల ద్వారా ఆదాయాని పెంచాలని డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క సూచించారు. రాష్ట్ర ఆదాయ వనరుల నిర్వణపై శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలో డిప్యూటీ సీఎం అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం భేటీ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదాయం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి పోకుండా చూడాలన్నారు. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను కాపాడేందుకు అప్రమత్తంగా ఉండి, అక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టాలని చెప్పారు. ఇసుక సామాన్యులకు అందుబాటులో ఉంచడంతో పాటు, ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇసుక బహిరంగ వేలం నిర్వహించి వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా సామాన్యులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణం తదితర రంగాల్లో ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషించాలని పేర్కొన్నారు. హెచ్ఎండిఎ, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, పర్యాటక రంగంలో ఉన్న లీజులను సమీక్షించి వాటి చార్జీలు పెంచేందుకు కసరత్తు చేయాలన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిసరాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఇక మద్యం ఉత్పత్తి చేసే ప్రాంతాలు, మార్కెట్లలోని స్టాకు వ్యత్యాసాలను గుర్తించాలన్నారు. నాన్ డ్యూటీ, కల్తీ లిక్కర్ రాకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆదాయం పెంచడంపై జరిగిన ప్రగతిపై ప్రతీ వారం సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావుతో పాటు, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఆర్థిక సంవత్సరం లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** రానున్న ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది. కాగాగా ఉద్యాన శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాల్లో వెనుకబడిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2023-24 సంవత్సరంలో తెలంగాణలో 2 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా లక్ష్యాలను సైతం నిర్ధారించినా అది అమలుకు మాత్రం కార్యారూపం దాల్చ లేదు. అధికారుల వైఖరి ఆయిల్‌పామ్ సాగు పట్ల తగినంత శ్రద్ధ కనపరచకపోవడంతో ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటి వరకూ కేవలం 56 వేల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందనేది ఉద్యాన శాఖ లెక్కలు వెల్లడిస్తున్నాయి.

# అనుమతులు లేకుండా క్వారీ నిర్వహించిన ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి అరెస్టు

## స్థానిక తహసీల్దార్ ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు

## అరెస్టుచేసి ఆసుపత్రికి తరలిస్తుండగా అడ్డుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

## అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల గట్టి బందోబస్తు



గూడెం మధుసూదన్‌రెడ్డి (ఫైల్)

**పటాన్‌చెరు, మార్చి 15, ప్రభాతవార్త:** అనుమ తులకు మించి అక్రమ మైనింగ్‌కు పాల్ప డుతూ ప్రభుత్వ ఆదా యానికి భారీ ఎత్తున గండి కొట్టారన్న ఆరోపణలపై పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోద రుడు గూడెం మధు సూదన్‌రెడ్డిని శుక్ర వారం తెల్లవారు జామున ఆయన ఇంట్లో అదుపులోకి తిసుకొని పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్‌కు తరలి రావడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలో గూడెం మధుసుధన్‌రెడ్డి నిర్వహిస్తున్న సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ సప్లయర్స్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా మైనింగ్ నిర్వహిస్తున్నారు. అయితే మైనింగ్ అనుమతులు ముగిసినా గూడెం మధుసుధన్‌రెడ్డి అనుమతులను పునరుద్ధరిం చకుండా సుమారు సంవత్సరం పాటు అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహించినట్లు, అంతేకాకుండా ఆ సంస్థకు ప్రభుత్వం మైనింగ్ నిమిత్తం నిర్దేశించిన విస్తీర్ణతకు అదనంగా సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డట్లు టా స్క్ ఫోర్స్ కమిటీ నిర్ధారిం చడంతో ఆయ నను అదుపు లోకి తిసుకొని రిమాండ్‌కు తరలించారు.

అయితే మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం అనుమతులను పునరుద్ధరించకుండా మైనింగ్ నిర్వహిస్తే భారీ స్థాయిలో జరిమానాలు విధించడమే కాకుండా పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది, అయితే గూడెం మధుసుధన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్న పటాన్‌చెరు పోలీసులు అతనిపై 379,447, 427,409,420 పలు సెక్షన్లతో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

గూడెం మధుసుధన్‌రెడ్డిని వైద్య పరీక్షల నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా బిఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు బందోబస్తు మధ్య మధుసుధన్‌రెడ్డిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షల అనంతరం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మధుసుధన్‌రెడ్డి అరెస్టు వార్త తెలియడంతో పటాన్‌చెరు నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. ఈ ఘటనను బిఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు.

### గూడెం మధుసూదన్‌రెడ్డిని కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ:** గూడెం మధుసూదన్‌రెడ్డి అరెస్టు సందర్భంగా సంగారెడ్డి కోర్టు ఆవరణలో శుక్రవారం స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్రమ మైనింగ్ కెసులో అరెస్టు చేసిన పటాన్‌చెరు పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం సంగారెడ్డిలోని ప్రభుత్వ అసుపత్రికి తరలించిన, అనంతరం జిల్లా కోర్టులో ప్రవేశపెట్టారు.

అక్రమ మైనింగ్ కెసులో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గుడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు మధుసూదన్‌రెడ్డిని కోర్టులో హాజరు పరిచే సమయంలో ఆయన అభిమానులు బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యాకర్తలు కోర్టు అవరణకు తరలివచ్చారు.

# రాష్ట్రంలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షలు

## రైతులకు కేంద్ర ప్రోత్సాహం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. అంతేకాకుండా ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది. ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డున కలిగి, ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులు ఈ ప్రోత్సాహకానికి అర్హులుగా అందులో పేర్కొంది. నీటి వసతి ఉండటంతో పాటు, పట్టా, ఆధార్, బ్యాంకు ఖాతా, జాబ్ కార్డుతో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

# భాషా పండితుల పదోన్నతులకు మార్గం సుగమం

## జిఓ నంబర్ 2, 3, 9, 10 అమలుకు డివిజన్ బెంచ్ తీర్పు

## 20 యేళ్ల ఆశలను నిలబెట్టిందన్న ఆర్‌యుపిపిటిఎస్

## 10,456 మంది భాషా పండితులకు ఎన్నికల తర్వాత పదోన్నతులు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భాషా పండితుల పదోన్నతులకు మార్గం సుగమం అయింది. ఇప్పటి వరకు భాషా పండితులుగా కొన్నసాగుతున్న వారికి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతులు రాకుండానే పదవీ విరమణ పొందేవారు.. కానీ గత ప్రభుత్వం భాషాపండితులకు పదోన్నతులు కల్పించడం కోసం ఎస్‌జీటీలతో సంబంధం లేకుండా సర్వీస్ రూల్స్‌లో జీవో నంబర్ 2, 3, 9, 10లను జారీ చేసింది. దీంతో జీవోలపై ఎస్‌జీటీలు కోర్టును ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ తీర్పును సవాలు చేస్తూ పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్రం డివిజన్ బెంచ్‌కి వెళ్లింది. దీంతో వాదనలు విన్న డివిజన్ బెంచ్ రాష్ట్రంలో భాషా పండితుల పోస్టుల అప్‌గ్రేడేషన్ కొరకు గత ప్రభుత్వం ఇచ్చిన సర్వీస్ రూల్స్ జీవోలపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ భాషా పండితులకు అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పును వెలవరించిందని ఆర్‌యూపీపీటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్ మీడియాకు తెలిపారు. భాషా పండితుల పక్షాన సీనియర్ కౌన్సిల్ సురేందర్, మాదిరాజు శ్రీనివాసరావు వాదించినట్టు చెప్పారు. దశాబ్దాలుగా భాషా పండితులను పెద్దసంఘాలుగా చెలామణి అవుతున్న సంఘాలు మోసం చేస్తూ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవోలను బూచిగా చూపిస్తూ పండితులకు రావల్సిన న్యాయమైన పదోన్నతులను కూడా రాకుండా అడ్డుకుంటూ.. వారికి కేటాయించాల్సిన పోస్టులను కూడా కేటాయించ నీయకుండా పదోన్నతుల్లో వెనక్కి నెట్టడం దశాబ్దాలుగా జరుగుతుందన్నారు. సింగిల్ బెంచ్ తీర్పు ప్రకారం పదోన్నతుల కోసం ఎస్‌జీటీలు, భాషా పండితులు ఉమ్మడిగా పోస్టులను పంచుకోవాలని తీర్పునిచ్చినట్టు జగదీష్ తెలిపారు.

దాని ప్రకారం తెలుగు, హిందీ, ఉర్దూ పోస్టుల్లో సింహభాగం ఎస్‌జీటీలకే చెందుతూ పండితుల నోళ్లలో మట్టికొట్టనున్న నేపథ్యంలో సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసినట్టు తెలిపారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ డివిజన్ బెంచ్ శుక్రవారం భాషా పండితులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన జీవోలు 2, 3, 9, 10 చెల్లుబాటు అవుతాయని.. అప్‌గ్రేడేషన్ పోస్టులతోపాటు ప్రమోషన్ పోస్టుల్లో కేవలం భాషా పండితులనే పరిగణించాలని, భాషేతర పోస్టులను ఎస్‌జీటీలతో నింపాలని.. పండిత పోస్టుల్లో ఎస్‌జీటీలకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదని చారిత్రక తీర్పును డివిజన్ బెంచ్ ఇచ్చిందని జగదీష్ తెలిపారు. తీర్పుతో రాష్ట్రంలోని వేలాదిమంది భాషా పండితులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ..వేగంగా మిగిలిన చర్యలు తీసుకోవాలని జీవోల మూలంగా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా 10,456 మందికి పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

# వేతనాలు చెల్లించకపోతే 22 నుంచి నిరవధిక సమ్మె

## ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌కు నోటీసు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించని పక్షంలో మార్చి 22 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు శుక్రవారం కోఠిలోని ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ అనేక విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన 7 నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలనీ, ప్రతీ నెల 1వ తేదీన కాంట్రాక్టు ఉద్యోగులు అందరికీ జీతాలు చెల్లించాలనీ, లేని పక్షంలో ఎన్‌హెచ్‌ఎం విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈనెల 22 నుంచి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు నో వర్క్ నో పే కారక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేశ్ ఖన్నా మాట్లాడుతూ గతంలో విడుదల చేసిన 510, 730 జీవోలలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ, రాబోయే పీఆర్సీలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# మంత్రి కొండా సురేఖతో వరంగల్ మున్సిపల్ కమిషనర్ భేటీ

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** నూతన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా నియమితులైన అశ్విని తానాజీ వాకడే శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాకడే ఆమెను పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రగతికి చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికను కమిషనర్ మంత్రికి వివరించారు. మంత్రి సురేఖ కమిషనర్‌కు అభివృద్ధిపరంగా పలు సూచనలు చేశారు.

# 'రైతు బంధు' నిధుల విడుదల

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు నగదును మరోసారి విడుదల చేసింది. శుక్రవారం మధ్యాహ్నాం నుండి రైతుల ఖాతాల్లోని రైతు బంధు పెట్టుబడి సాయం సొమ్ము జమ అవుతున్నాయి. మూడు నుండి నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే సొమ్ము పడుతున్న తెలియవచ్చింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత యాసంగి సీజనులో 69 లక్షల మంది రైతులకు 7,600 కోట్ల రూపాయలను పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం చెబుతున్నట్లుగా ఇంత వరకూ దాదాపు 35.10 లక్షల మంది రైతులకు దాదాపు 3,300 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లయితే ఇంకా సుమారు 34 లక్షల మంది రైతులు యాసంగి పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇందుకు గాను దాదాపు 5,300 కోట్ల రూపాయల మేర అవసరం ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలో మరోసారి రైతు బంధు నిధులను విడుదల చేస్తూ రైతు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది.

# రాష్ట్రంలో 23.5 శాతం బాల్య వివాహాలు నమోదు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 23.5 శాతం మేర బాల్య వివాహాలు నమోదయ్యాయి. ఇందులో 15 నుండి 19 మధ్య వయస్సు గల వారిలో అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు మహిళా, శిశు సంక్షేమ శాఖ గుర్తించింది. బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న మొదటి మూడు జిల్లాల్లో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉన్నాయి. అత్యల్పంగా కరీంనగర్ జిల్లా ఉంది. 2019 నుండి 2021 సంవత్సరాల మధ్య బాల్య వివాహాల నిషేధ చట్టం కింద రాష్ట్రంలో అధికారికంగా 154 బాల్య వివాహాలు నమోదయ్యాయి. కాగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదిక ప్రకారం తెలంగాణలో 20 నుండి 24 సంవత్సరాల వయస్సు గల 23.5 శాతం మంది మహిళలు 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేసుకున్నట్లు వెల్లడైంది.

# గెజిటెడ్ హోదా కోసం ఎదురుచూపులు

## వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారుల యేళ్ల తరబడి నిరీక్షణ

## మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేత

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** గత ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి ఎళ్లు గడుస్తున్న పశువైద్య పశు సంవర్ధక శాఖ లో పనిచేస్తున్న వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటేడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సిలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొంది నటువంటి వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని పశువైద్య, పశుసంవర్ధశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి, మంత్రి వర్యులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే లేక అందజేశారు. ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని సమానవేతన ఫే స్కె లల్లో జీతభత్యాలు పొందినప్పటికి వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 211 మంది వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులు పశుశైద్య పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు. కాగా గత 17 ఎళ్లగా వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులు గా వివిధ జిల్లాలోని పశు వైద్య సబ్ సెంటర్ల యందు విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో శాఖ పరమైన విధులు నిర్వహిస్తు మూగ జీవాలకు సేవలు అందిస్తున్నారు.

పశువైద్య శాఖలో పనిచేస్తున్న వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు 43480/ 118230 ద్వారా గెజిటెడ్ పే స్కేలు పొందినప్పటికి గెజిటెడ్ హోదా రాకపోవడంతో ఈ ఉద్యోగులు మనోవేదన చెందుతున్నారు.

వీరితో సమాన పేస్కేలు పొంది గెజిటెడ్ హోద పొందుతున్న అసిస్టేంట్ రిజిస్టార్ కోఅపరేషన్ శాఖ, అడ్మినేస్ట్రేట్ అఫిసర్, అర్టికల్చర్ శాఖ, పశువైద్య శాఖలో గెజిటెడ్ అఫిస్ మేనేజర్, జిల్లా గ్రాంథలయ సంస్థలో గ్రెడ్ 1 లైబ్రేరియన్, వైద్యశాఖలో డిప్యూటి హెల్త్ ఎడ్యూకేషన్ అఫీసర్, పంచాయితి రాజ్ డిపార్ట్ మెంట్‌లో ఎక్స్‌టేన్సన్ అఫిసర్, ప్రోహిభిషన్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్‌లో అడ్మినిస్ట్రేట్ అఫిసర్, సబ్ ట్రెజరి అఫిసర్‌లు, అరోగ్య శాఖలో కమ్యూనిటి హెల్త్ అఫిసర్, గెజిటెడ్ హోదా పోందుతున్నారు.

కాగా పేస్కేల్ ద్వారా నియమకం అయినప్పటికి వివిధ శాఖల వారికి గెజిటెడ్ హోద రావడం విరికి గెజిటెడ్ హోద రాకపోవడంతో అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రక్తపోటు అదుపు తప్పితే !

అధిక రక్తపోటుకు సైలెంట్ కిల్లర్ అని పేరు. నిశ్శబ్దంగా అంతర్గత అవయవాలను నాశనం చేసే ఈ రుగ్మతను వీలైనంత త్వరగా కనిపెట్టి, మందులతో అదుపులో పెట్టుకోవడం అవసరం. లేదంటే అధిక రక్తపోటుతో ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి.

**గుండెకు చేటు..**
హైపర్ టెన్షన్‌తో గుండె మీద భారం పడుతుంది. బలంగా రక్తాన్ని సరఫరా చేయవలసి రావడం మూలంగా గుండె కండరాలు మందంగా మారతాయి. ఫలితంగా హార్ట్ ఫెయిల్యూర్ అవకాశాలు పెరుగుతాయి. నిరంతర ఒత్తిడి మూలంగా రక్తనాళాలు దెబ్బతిని, అథెరోస్కి రోసిస్ తలెత్తుతుంది. ఫలితంగా గుండెపోటుకు గురయ్యే పరిస్థితి నెలకొంటుంది.

**మెదడుకు నష్టం...**
సెరెబ్రోవ్యాస్క్యులర్ ఆరోగ్యం మీద కూడా హైపర్‌టెన్షన్ ప్రభావం చూపిస్తుంది. పెరిగిన రక్తపోటు వల్ల మెదడులోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతిని స్ట్రోక్ అవకాశాలు పెరుగుతాయి. అలాగే వ్యాస్క్యులర్ ఎడీమా తలెత్తి జ్ఞాపకశక్తి కుంటుపడుతుంది.

**మూత్రపిండాల మీద ప్రభావం..**
రక్తపోటును నియంత్రించడంలో మూత్రపిండాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే రక్తపోటు అదుపు తప్పితే,



మూత్రపిండాల పనితీరు దెబ్బతింటుంది. క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు దారి తీసి, వ్యర్థాలను వడకట్టలేని పరిస్థితి తలెత్తి, ఎలక్ట్రోలైట్ సంతులనం దెబ్బతింటుంది.

**కంటి చూపు తగ్గుతుంది..**
అధిక రక్తపోటు కళ్లలోని సూక్ష్మ రక్తనాళాలను దెబ్బ తీస్తుంది. ఫలితంగా హైపర్‌టెన్సివ్ రెటినోపతి తలెత్తి చూపు సమస్యలు మొదలవుతాయి. చికిత్స అందించకపోతే, ఆ సమస్య నరకమేపీ శాశ్వత అంధత్వానికి దారి తీస్తుంది.

**పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ :**
అధిక రక్తపోటు అథెరోస్కి రోసిస్‌కు దారి తీస్తుంది. ప్లేక్ పేరుకుపోవడం మూలంగా ధమనులు ఇరుకుగా, గట్టిగా మారిపోయే పరిస్థితి ఇది. ఈ సమస్యతో కరోనరీ ఆర్టెరీలతో పాటు చేతులు, కాళ్లలోకి ప్రయాణించే ధమనులు కూడా దెబ్బతిని పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ మొదలవుతుంది. అవయవాలకు రక్తసరఫరా తగ్గడం వల్ల నొప్పి మొదలవుతుంది. అలాగే గాయాలు మానే వేగం నెమ్మదిస్తుంది. ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు పెరుగుతాయి. □

# స్త్రీ సాధికారత కోసం బాలికల విద్య

మద్యానికి బానిసై తండ్రి చనిపోయాడు. కష్టాల మధ్య పెరిగిన ప్రవీణ పశువుల కాపరిగా పనిచేసింది. కూలిపనులు చేసింది. చదువు ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను 23 సంవత్సరాల వయసులో సర్పంచ్‌ని చేసింది. బాలికల విద్య నుంచి స్త్రీ సాధికారత వరకు ఎన్నో విషయాలపై స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తోంది ప్రవీణ.



రాజస్థాన్‌లోని పలి జిల్లా సగ్దార గ్రామానికి చెందిన ప్రవీణ తన గ్రామంలోనే కాదు చుట్టుపక్కల ఎన్నో నగ్రామాల ప్రజలకు స్ఫూర్తిదాయక మహిళగా మారింది. మూడోక్లాసులో ఉన్నప్పుడు ప్రవీణను చదువు మానిపించారు. దీంతో తనకు ఇష్టమైన చదువుకు దూరం అయింది.

చదువుకు దూరం అయిన ప్రవీణ పశువులను మేపడం నుంచి కూలిపనుల వరకు ఎన్నో చేసింది. రెండు సంవత్సరాల తరువాత ఆమె జీవితాన్ని మార్చే సంఘటన జరిగింది.

తమ ఊరికి నలభై కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కెజిబివి)లో చదువుకునే అవకాశం వెదుక్కుంటూ వచ్చింది. అయితే మొదట్లో కుటుంబ సభ్యులు ససేమీరా అన్నారు. 'ఎడ్యుకేట్ గర్ల్స్' అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన ఒక ఫీల్డ్ వర్కర్ కృషి వల్ల ఎట్టకేలకు బడిలో ప్రవీణను చేర్పించడానికి ఒప్పుకున్నారు. స్కూల్ చదువు వల్ల ఆత్మవిశ్వాసం పెరగడం మాత్రమే కాదు, ఆడపిల్లలు చదువుకోవడం వల్ల ఎంత మేలు జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోగలిగింది ప్రవీణ. చదువు పూర్తయిన తరువాత ఒక కన్‌స్ట్రక్షన్ వర్కర్‌తో ప్రవీణ పెళ్లి జరిగింది. చదువుఉన్న అమ్మాయిగా అత్తగారి ఇంట్లో ప్రవీణకు గౌరవ మర్యాదలు ఇచ్చేవారు. తాను తీసుకునే నిర్ణయాలకు అండగా నిలబడేవారు. సర్పంచ్ ఎలక్షన్‌లో పోటీ చేయాలనుకుంటున్నాను అన్నప్పుడు అందరూ అండగా నిలబడ్డారు. కొంతమంది మాత్రం వెనక్కిలగే ప్రయత్నం చేశారు. అయితే అవేమీ పట్టించు కోకుండా ముందుకు వెళ్లింది. సర్పంచ్‌గా విజయం సాధించింది చదువు విలువ తెలిసిన ప్రవీణ సర్పంచ్ అయిన రోజు నుంచి బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇంటింటికి వెళ్లి చదువుకోవడం వల్ల ఆడపిల్లలకు కలిగే ఉపయోగాల గురించి ప్రచారం చేసేది. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకునేది. అప్పుడెప్పుడో మా అమ్మాయిని చదువు మానిపించాం. ఇప్పుడు తిరిగి బడిలో చేర్చాలనుకుంటున్నాం అంటూ ఎంతోమంది తల్లిదండ్రులు ప్రవీణ సలహా కోసం వచ్చేవారు. సర్పంచ్‌గా ఆడపిల్లలకు ప్రత్యేకంగా స్కూలు కట్టించింది ప్రవీణ. బాలికల విద్య కోసం పనిచేస్తున్న సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ప్రవీణ ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు ఉపాధ్యాయులు తమ స్కూలుకు తీసుకువెళ్ళి ఆడపిల్లలకు పరిచయం చేసేవారు. చదువుకోకపోతే ప్రవీణ కూలిపనులు చేస్తూ ఉండిపోయేది. చదువుకోవడం వల్ల ఆమెలో ఆత్మవిశ్వాసం వచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను సర్పంచ్‌ను చేసి పదిమందికి ఉపయోగపడే మంచి పనులు చేసేలా చేసింది. మీరు బాగా చదువుకుంటే సర్పంచ్ మాత్రమే కాదు కలెక్టర్ కూడా కావచ్చు ఇలాంటి మాటలు ఎన్నో చెప్పేవారు. ఆడపిల్లల చదువు కోసం పనిచేసునతను ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ తమ ప్రచార చిత్రాలలో ప్రవీణ ఫొటోలను ఉపయోగించుకుంటుంది. దీంతో ఎన్నో గ్రామాలకు ఆమె సుపరిచితం అయింది. ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు స్కూల్లో చదివే అమ్మాయిలతో మాట్లాడుతుంటాను. మీ గురించి ఫీల్డ్ వర్కర్స్ మా పేరెంట్స్‌కు చెప్పి స్కూల్‌కు పంపించేలా ఒప్పించారు. అని ఎంతోమంది అమ్మాయిలు అన్నప్పుడు గర్వంగా అనిపించేది. ఆడపిల్లల విద్యకు సంబంధించి భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నాను అంటుంది ప్రవీణ. □

# ఫ్లోర్ డిజైనర్ వేర్

ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెటు టు గెదర్ కాన్సెప్టు గెట్ రెడీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.









# ఫేస్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి.

- స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది.
- స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి.



- మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది. □

**చెలి చిట్కా**

కొబ్బరి కాయను ఖచ్చితంగా మధ్యకు పగులకొట్టాలంటే కాయను కాసేపు నీళ్ళలో వుంచి ఆ తర్వాత కొట్టి చూడండి. □

# పిల్లల్లో దురలవాట్లు -3

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరంట్రిఫిల్లం** : ముక్కు బాధగా ఉన్న వ్రేలు పెట్టి త్రిపృతారు ముక్కు రంధ్రాలను త్రిప్పుతారు. ముక్కురంధ్రాలు నుండి మంట దుర్వాసన గల స్రావం రావడం ముక్కు నుండి రక్తం వచ్చేవరకు బాధగా ఉన్న వ్రేలు పెట్టి నత్రిప్పేవారికి ఇది ముఖ్య ఔషధం.

**సినా** : ముక్కులో దురద, తుమ్ములు రావడం. రక్తం స్రవించేవరకు వేళ్ళతో ముక్కును పొడుచుకునే వారికిది ఇవ్వాదగ్గమందు.

**సల్ఫర్** : ముక్కు దిబ్బడ, ముక్కు పక్కులు కట్టడం, వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు వాచి ఎర్రగా, నొప్పిగా ఉండేవారికి ఇచ్చే ఆంటి సోరిక్ మందు.

**ట్యూక్రియం మారమ్ వీరమ్** : దుర్వాసనతో ఉండు పెద్ద పక్కులు కట్టడం, స్రావం రావడం, ముక్కులో ముక్కలో వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు దిబ్బడ ఉండే వారికిది మంచి మందు.

**చిరుతిండ్లు ఎక్కువగా తినడం** : స్ట్రెస్ వల్ల, టెన్షన్ వల్ల, ఒంటరిగా ఫీలవ్వడం వల్ల భోజనం సరిగా చేయరు. ఆకలి ఉండదు. ఎప్పుడూ చిరుతిండ్లు తినడం వల్ల స్థూలకాయం వస్తుంది. పిల్లలకి అస్తమాను జంక్‌ఫుడ్ ఇవ్వకుండా, పోషకాలైన స్నాక్స్, పండ్లు మితంగా ఇవ్వడం వల్ల భోజనం చేయగలరు స్ట్రెస్ తగ్గించాలి.

**కాల్కేరియా కార్బ్** : ఆకలి లేకున్నా ఏదో ఒకటి తినడం, పుల్లని వస్తువులు, గ్రుడ్లు తినేవారిలో గోడలు ఆనకుతునే వారిలో విరేచనాలు, నిస్త్రాణ వున్నప్పుడు ఇవ్వదగ్గమందు.

**అయోడిన్** : పోతపాలు నత్రాగే పిల్లల్లో పోషణ లోపం వల్ల అజీర్ణం కలుగచేసే పిండి పదార్థాలు, ఆహారం తినే వారికి ఇది ఇవ్వవచ్చు. చిరుతిండ్లు ఎంత తిన్నాలా వెక్కరు. సన్నబడి బరువు తగ్గిపోతారు.

**ఆసిడ్ నౌట్రికన్** : ఆకలి ఎక్కువగా ఉండడం వల్ల క్రొవ్వు, ఉప్పటి పదార్థాల్ని మానసికోద్రేకం వల్ల, తీరని ఆతుత్ర వల్ల తినేవారికి ఇవ్వదగ్గ మందు.

**నక్స్ వామికా**: ఎక్కువగా తినేవారిలో శారీరక పరిశ్రమ లేనప్పుడు ఇది ఇవ్వదగ్గమందు ఫ్లోరిక్ ఆసిడ్ చిప్స్, జంక్‌ఫుడ్, మసాలాలు వంటి చిరుతిండ్లు ఎక్కువగా తింటారు.

**పెదాలు కొరుక్కోవడం, పీల్చడం** : ఆందోళన, దంతాల అమరిక సరిగా లేకపోవడం వల్ల, ఒత్తిడి, పెదవులు పొడిబారి ఉన్నప్పుడు పెదవుల్ని కొరకడం, లోపలికి పీల్చుకోవడం 5-15 సంవత్సరాల వారిలో ఉండి పెద్దైన తర్వాత కూడా కంటిన్యూ అవుతుంది. పెదవులపై లిప్‌బామ్, పెట్రోలియం జెల్లీ రాయాలి. వీరిలో అసంతృప్తి, నిరాశ, వత్తిడి తగ్గించాలి. నోటి చుట్టూ చర్మం పెదవులు వాచి రక్తం కారడం ఉంటుంది.



**ఎ. పల్సటిల్లా** : పెదవులు పగిలి అర్చుకుపోవడం వల్ల తడి చేయుటకు పెదవుల్ని లోపలికి పీల్చడం, కోరు కోవడం చేస్తే నెమ్మదిగా ఉండే వారికిది మంచి మందు.

**బెల్లడోనా** : పై పెదవి వాచి ఎర్రగా ఉండడం వల్ల నోరు బిగపెట్టి ఉండే వారికిది మంచిమందు.

**ఫైటోలక్కే**: దంతాలు వచ్చే సమయంలో చిగుళ్ళవాపు వల్ల, నోరార్చుకుపోవడం వల్ల పెదువులు ఎండిపోయి కొరుక్కోవడం ఉంటుంది. □

# ఆర్థికంగానూ అడుగేయండి..

ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేక పోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతిల్లు స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.



- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. □

# జ్ఞానప్రదాత

**ఆధ్యాత్మికం**

దత్తాత్రేయుని రూపం అపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగు శునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతారలీల. □

# స్వీట్ పొటాటో బొబ్బట్లు



**కావలసినవి** : చిలగడదుంపలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక, తొక్క తీసి.. కొద్దిగా పాలు కలిపి మెత్తటి గుజ్జులా చేసుకోవాలి) గోధుమ పిండి-ఒకటిన్నర కప్పులు, పసుపు-పావు టీ స్పూన్, నెయ్యి- 1 టేబుల్ స్పూన్, నీళ్లు-సరిపడా, బాదం, జీడిపప్పు-15 చొప్పున ఏలకులు-4, నెయ్యి-4 లేదా 5 టేబులన స్పూన్లు, బొంబాయి రవ్వ-పావు కప్పు, బెల్లం తురుము-అర కప్పు, ఉప్పు-చిటికెడు.

**తయారీ విధానం** : ముందుగా జీడిపప్పు, బాదం, ఏలకులు మిక్సీ లో వేసుకుని మెత్తగా పొడిలా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్దబౌల్ తీసుకుని అందులో గోధుమ పిండి, ఉప్పు, పసుపు

- టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని బాగా కలిపి కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ చపాతీ ముద్దలా చేసుకుని 10 నిమిసాల పాటు మూతపెట్టాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని పాన్‌లో
- టీ స్పూన్ల నెయ్యి వేసుకుని అందులో రవ్వ వేసుకుని సుమారు 2 నుంచి
- నిమిషాల పాటు గరిటెతో తిప్పుతూ చిన్నమంట మీద దోరగా వేయించాలి.

అందులో చిలగడదుంప పేస్ట్ వేసుకుని గరిటెతో తిప్పుతూ.. మరో 2 నిమిసాలు ఉడకనివ్వాలి. అనంతరం బెల్లం తురుము వేసుకుని కలుపుతూ ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత జీడిపప్పు మిశ్రమం వేసుకుని కలపాలి. మరో టీ స్పూన్ నెయ్యి వేసుకుని తిప్పి.. ఒక బౌల్లోకి తీసుకుని చల్లారనివ్వాలి. అనంతరం గోధుమ పిండి ముద్దను చిన్న చిన్న నిమ్మకాయ సైజ్ బాల్స్‌లా తీసుకుని గిన్నెలా ఒత్తుకుని దానిలో కొద్దికొద్దిగా చిలగడదుంప మిశ్రమాన్ని పెట్టుకుని బాల్స్‌లా చుట్టుకోవాలి. వాటిపై కొద్దికొద్దిగా పొడి గోధుమ పిండి చల్లుకుంటూ చపాతీల్లా చేసుకుని నేతిలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. □

# ఈ ఐపిఎల్‌లోనైనా అదృష్టం వరించేనా?



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** మారో వారం రోజుల్లో ప్రారంభం కానున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ టోర్నీని దక్కించుకునేందుకు అన్ని జట్లూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాగా ఐపిఎల్ క్రికెట్ టోర్నీలో పాల్గొంటున్నా ప్రముఖమైన, స్టార్ ఆటగాళ్లు ఉన్న పలు టీములు సైతం పరాజయాన్ని చవిచూస్తున్నాయి. ఐపిఎల్ ప్రారంభమైన 2008 నుండి 2023 వరకూ జరిగిన 16 సీజన్లలో ప్రధానమైన జట్లు ఒక్కసారి కూడా టైటిల్‌ను సాధించలేకపోయాయి. ఇప్పటికీ కొన్ని జట్లు తొలి టైటిల్ సాధించాలనే ఆశతో ఎదురు చూస్తూనే ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ), పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ క్రికెట్ టోర్నీలో చాంపియన్ షిప్‌ను సాధించలేకపోయాయి.

ఈ ఐపిఎల్ 17వ సీజనుల్లో అయినా చాంపియన్ కావాలని ఈ జట్టు గట్టి పట్టుదలతో ఉన్నాయి. కాగా భారీ ఫ్యాన్స్ ఫాలోయింగ్ కలిగిన ఆర్సీబీ జట్టును ఐపీఎల్‌లో ప్రతీ సీజనులోనూ దురదృష్టం వెంటాడుతూనే ఉంది.

## ఇంత వరకూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవని టీములివే

స్టార్ ప్లేయర్లు ఈ బెంగుళూరు టీముకు ఉన్న ప్రత్యేకత. అయినా ఇంత వరకూ ఒక్క సారి కూడా టైటిల్‌ను కైవసం చేసుకోలేకపోయింది. బ్యాటింగ్, బౌలింగ్ పరంగా బలంగా ఉన్న బెంగుళూరు జట్టు ప్రతీ సీజనులోనూ భారీ అంచనాలతో ఐపీఎల్ బరిలోకి దిగడం, ఏదో ఒక దశలో నిరాశపర్చడం ఆనవాయితీగా మారింది. కోహ్లి నుండి డుప్లెసిస్ కెప్టెన్సీలోకి వచ్చినా జట్టు పరిస్థితిలో ఏ మాత్రం మార్పు రాలేదు. కోహ్లి, డు ప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, కామెరూన్ గ్రీన్ వంటి హిట్టర్లను కలిగి ఉండటం ఈ జట్టుకు ప్రధాన బలం. అలాగే సిరాజ్, అల్జారీ జోసెఫ్, ఆకాశ్ దీప్, ఫెర్గూసన్, వైశాక్ విజయ్‌కుమార్ వంటి నాణ్యమైన బౌలర్లు సైతం ఉన్నారు. 2009, 2011, 2016 సీజన్లలో చివరి మెట్టు వరకూ వెళ్లినా అక్కడ పల్టీ కొట్టింది. గత సీజనులో ప్లే ఆఫ్స్‌కు కూడా అర్హత సాధించ లేక 6వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ నెల 22న ఐపీఎల్ ఓపెనింగ్ మ్యాచ్‌లో చెన్నయ్‌తో ఈ ఆర్సీబీ జట్టు తలపడనుంది. ఇక మంచి అంచనాలతో బరిలోకి దిగడం, చెత్త ప్రదర్శనతో ముగింపు పలకడం పంజాబ్ కింగ్స్‌కు ఆనవాయితీ అయింది. 16 సీజన్లలో ఒక్కసారి మాత్రమే ఫైనల్‌లో అడుగు పెట్టింది. 2014లో టైటిల్ పోరుకు అర్హత సాధించినా కోల్‌కత్తా చేతిలో ఓడిపోయింది. మొతతనంగా లీగ్‌లో ఈ జట్టు రెండుసార్లు మాత్రమే ప్లే ఆఫ్‌కు చేరుకుంది. గత ఏడాది శిఖర్ ధావన్ కెప్టెన్సీలో ఈ టీమ్ 8వ స్థానంతో సరిపెట్టింది. ధావన్, బెయిర్ స్టో, లివింగ్‌స్టోన్. జితేశ్ శర్మలతో గట్టి బ్యాటింగ్‌దళం, రబాడ, అర్ష్‌దీప్ సింగ్, సామ్ కర్రన్, నాథన్ ఎలిస్, హర్షల్ పటేల్, క్రిస్ వోక్స్ వంటి మంచి బౌలర్లు ఈ జట్టు సొంతం. ఈ నెల 23న ఢిల్లీతో పంజాబ్ టోర్నీని ప్రారంభించనుంది. కాగా ఢిల్లీ క్యాపిటల్ టీమ్ ఇప్పటి వరకూ ఒక్కసారి మాత్రమే ఫైనల్ వరకూ వెళ్లగలిగింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఢిల్లీ 2020లో ఫైనల్‌కు చేరినా అక్కడ ముంబై చేతిలో ఓడింది. బ్యాటింగ్ పరంగా డేవిడ్ వర్నర్, మిచెల్‌మార్ష్, పృథ్వీషా, బౌలింగ్‌లో కుల్దీప్‌యాదవ్, లుంగిఎంగిడి, ముఖేష్ కుమార్, నోర్జే, అక్షరపటేల్, ఖలీల్‌అహ్మద్ వంటి గట్టి ఆటగాళ్లు ఉండగా, ఈనెల 23న పంజాబ్ కింగ్స్‌తో ఢిల్లీ తనతొలిమ్యాచ్ ఆడనుంది.

లక్నో సూపర్ జెయింట్స్ గత ఏడాది మంచి ప్రదర్శన చేసింది. వరుసగా రెండు సార్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. రాహుల్, క్వింటాన్ డికాక్, దేవదత్ పడిక్కల్, నికోలస్ పూరన్‌లతో బ్యాటింగ్ దళం, కైల్ మేయర్స్, మార్కస్ స్టోయినిస్, కృనాల్ పాండ్యా వంటి ఆల్ రౌండర్లు, ఉల్ హక్, డేవిడ్ విల్లీ, శివమ్ మావి, యశ్ ఠాకూర్, మోహ్సిన్ ఖాన్, బిష్ణోయ్‌లతో బౌలింగ్ దళం కలిగిన ఈ జట్టు ఈ నెల 24న రాజస్థాన్ రాయల్స్‌ను ఢీ కొట్టనుంది.



## కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున

# మిచెల్ స్టార్క్ సిద్ధం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఎనిమిది సీజన్లతో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌కు దూరంగా ఉన్న మిచెల్ స్టార్క్ 2024 సీజన్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఈ నెల 23న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 కోల్‌కత్తా తమ తొలి మ్యాచ్‌లో సన్ రైజర్స్‌తో తలపడుతోంది. గత డిసెంబరులో దుబాయ్‌తో జరిగిన వేలంలో కోత్‌కత్తా నైట్ రైడర్స్ ఈ ఆస్ట్రేలియా పేసర్‌ను 24.75 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రేటు పలికిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. ఒక బౌలర్ కోసం ఇంత పెద్ద మొత్తాన్ని వెచ్చించడంతో స్టార్క్ తన ధరకు న్యాయం చేయగలుగుతాడా అనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా స్టార్క్ ఇండియన్ ప్రీమియల్ లీగ్‌లో ఇప్పటి వరకూ 27 మ్యాచ్‌ల్లో 34 వికెట్లు పడగొట్టాడు. పదునైన యార్కరాలు వేయడంలో దిట్ట. స్టార్క్ 2018లో నైట్ రైడర్స్ వేలంలో చివరిసారిగా తీసుకుంది. అయితే గాయం కారణంగా టోర్నీ నుండి దూరమయ్యాడు. ఈ సారి ఈ పేస్ బౌలర్‌పై కోల్‌కత్తా నైట్ రైడర్స్ భారీగానే ఆశలు పెట్టుకుంది. కేకేఆర్ మెంటార్‌గా ఉంటున్న గంభీర్ మాత్రం స్టార్క్‌పై చాలా కాన్ఫిడెండ్‌గా ఉన్నాడు. ఈ ఆసిస్ బౌలర్‌పై ప్రశంసల వర్షం సైతం కురిపించాడు. స్టార్క్ కోసం ఎంత డబ్బు ఖర్చు చేసినా అతనిపై ఎలాంటి ఒత్తిడి ఉండదన్నాడు. అతను మా జట్టుకు కీనప్లేయర్‌గా మారతడాడని వ్యాఖ్యానించాడు.

# రెండో రౌండ్‌లో స్టార్ షట్లర్ సింధు ఓటమి



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో రెండో రౌండ్‌లోనే స్టార్ షట్లర్ల సింధు ఓటమిపాలైంది. ప్రపంచ 11వ ర్యాంకర్‌గా ఉన్న సింధు ఈ రెండో రౌండ్‌లో దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ అన్ సె యంగ్ చేతిలో 19-21, 11-21 తేడాతో పరాజయం చెందింది. ఈ మ్యాచ్ కేవలం 42 నిముషాల్లోనే ముగిసింది. కాగా అన్ సె యంగ్‌తో ఇప్పటి వరకూ సింధు ఆరుసార్లు తలపడగా, అన్ని సార్లు ఆమెకు ఓటమే ఎదురైంది. తాజాగా ఏడో సారి కూడా ఓడిపోయింది. ఇకపోతే రీసెంట్‌గా పారిస్ వేదికగా ముసిగిన ఫ్రెంచ్ ఓపెన్‌లోనూ క్వార్టర్స్‌లోనే సింధు నిష్క్రమించింది. ఈ పోరులో అన్ సె యంగ్ పూర్తిగా సింధును డామినేట్ చేసింది. తొలి గేమ్‌లో సింధు కాస్త పోటీ ఇచ్చినా రెండో గేమ్‌లో మాత్రం మొత్తంగా చేతులెత్తేసింది. తొలి గేమ్‌లో యంగ్‌పై అనుసరించాల్సిన వ్యూహం కోసం మధ్యలో కాసేపు కోర్టు పక్కనే ఉన్న తన మెంటార్, బ్యాడ్మింటన్ లెజెండ్ ప్రకాశ్ పదుకొణెతో సింధు చర్చించింది. అయినా కూడా సింధు మొదటి గేమ్‌లో ఓటమిని అందుకుంది. ఫస్ట్ గేమ్‌లో డిఫెన్స్‌ను సడెన్‌గా అటాకింగ్‌గా మార్చేసి సింధుపై యంగ్ పైచేయి సాధించింది. అలా సింధు గేమ్‌ను 19-21తో కోల్పోయింది. రెండో గేమ్‌లోనూ యంగ్ ఆధిప్యతం చెలాయించింది. అలాకింగ్, డిఫెన్స్‌తో సింధుపై విరుచుకుపడింది. అలా 21-11తో గేమ్‌తో పాటు, మ్యాచ్ గెలిచి యంగ్ క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. అలా సింధు పరాజయంతో ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ ఉమెన్స్ సింగిల్స్ కేటగిరీలో భారత్ పోరాటం ముగిసింది. అంతకుముందు తొలి రౌండ్‌లోనే ఆకర్షి కశ్యప్ ఓటమి పాలైంది.

# ఆస్ట్రేలియాకు స్టార్ క్రికెటర్ బిగ్ షాక్



**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ వేళ ఆస్ట్రేలియాకు స్టార్ క్రికెటర్ పెద్ద షాక్ ఇచ్చాడు. టెస్టు క్రికెట్‌కు మాథ్యూ వేడ్ రిటైర్మెంట్ ప్రకటించారు. వన్డేలు, టీ 20ల్లో కొనసాగుతానని వెల్లడించాడు. జూన్ నెలలో ప్రారంభమయ్యే టీ 20 వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మాథ్యూ వేడ్ ఆరంభంలో కొన్ని మ్యాచ్‌లకు ఉంటాడని ఇటీవల ఆ జట్టు యాజమాన్యం ఇప్పటికే ప్రకటించింది. కాగా మాథ్యూ ఇప్పటి వరకూ 36 టెస్టులు, 29.87 సగటుతో 1,613 పరుగులు చేశాడు. అలాగే 4 సెంచరీలు, 5 హాఫ్ సెంచరీలు కొట్టాడు. అనేక మ్యాచ్‌ల్లో జట్టును కీలక సమయాల్లో ఆదుకున్నాడు.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.